సాక్షి 24|7


చిత్తూరు


గురువారం 24-8-2017





కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగుతుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగ వచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకో వచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాలలోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది



అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి



దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



సాక్షి 24|7
చిత్తూరు
గురువారం 24-8-2017



తుమ్మలగుంటలో ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన 30 అడుగుల మట్టి గణపతి విగ్రహం

'మట్టి' గణపయ్యకు జైకొడదాం



పర్యావరణానికి ..పచ్చదనానికి మట్టి గణేశునితో జేజేలు పలుకుదామంటూ తిరుపతిలోని విద్యార్థులు ఇలా వివిధ వేషధారణలతో చేస్తున్న ప్రదర్శన

మట్టి గణపతిపై చైతన్యం పెరుగుతోంది. వివిధ సంస్థలు ఇందుకోసం తమ వంతు కృషి చేస్తున్నాయి. పీఓపీ విగ్రహాల వల్ల పర్యావరణానికి వాటిల్లే నష్టాన్ని వివరిస్తున్నాయి. తిరుపతి రూరల్ మండలంలోని తుమ్మలగుంటలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి 30 అడుగుల మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో మట్టి ప్రతిమల పంపిణీకి బుధవారం శ్రీకారం చుట్టారు. అలాగే జిల్లాలో మట్టి ప్రతిమలను ప్రతిష్టించి సెల్ఫీ పంపితే సాక్షి ప్రచురించనుంది. లక్కీడిప్ ద్వారా డ్రాతీసి ముగ్గురు విజేతలకు నగదు బహుమతిని అందజేయనుంది.

ఆరుగురూ.. అనాథలయ్యారు



తండ్రి మృతదేహం వద్ద విలపిస్తున్న పిల్లలు


- మతి స్థిమితం లేక అదృశ్యమైన తల్లి
- అనారోగ్యంతో తండ్రి మృతి
- దిక్కులేని వారైన పిల్లలు
- నిరుపేద ఇంటిలో విషాదం
- చలించిపోయిన స్థానికులు

2లో



ఈ సేద్యం..ఎలా సాధ్యం

- బిందు సేద్యం పరికరాలపై జీఎస్టీ ప్రభావం
- ఒక్కసారిగా పెరిగిన పరికరాల ధర
- గుండెలు బాదుకుంటున్న రైతులు
- స్పందించని రాష్ట్ర ప్రభుత్వం
- జిల్లాలో లక్ష్య సాధన గగనమే



చిత్తూరు, సాక్షి: జీఎస్టీ ప్రభావం బిందు సేద్యంపై కూడా పడింది. గతంలో లక్ష రూపాయల లోపు ఉన్న ఈ సేద్యం పరికరాలపై ప్రభుత్వం ఐదు శాతం వ్యాట్ విధించేది. అంటే పన్ను రూ.5 వేలు మాత్రమే. దీన్ని కూడా ప్రభుత్వమే భరించేది. మారిన పన్ను విధానంలో ఈ పరికరాలపై 18 శాతం పన్ను శ్లాబులో చేర్చారు. అంటే లక్ష పరికరాలపై రూ.18 వేలు పన్ను చెల్లించాల్సి వస్తోంది. దీంతో రైతులు ఎవరూ డ్రిప్ పరికరాలను బిగించుకునేందుకు ముందుకు రావడం లేదు. బిందు సేద్యం వల్ల జిల్లా రైతులకు అపారమైన లాభం ఉంటుంది. తక్కువ నీటితో పంటలు పండించుకునేందుకు వీలు చిక్కుతుంది. అయినాజీఎస్టీ వల్ల పడిన భారాన్ని మోసేందుకు రాష్ట్రప్రభుత్వం ముందుకు రావడం లేదు. గతంలో 5 శాతం వ్యాట్ ప్రభుత్వమే భరించేది. జీఎస్టీ అమల్లోకి రావడంతో దీనిపై సర్కారు స్పష్టత కూడా ఇవ్వడం లేదు. సూచనలు ఇవ్వాలని ప్రభుత్వానికి నివేదికలు పంపినా ఇప్పటి వరకు సమాధానం ఇవ్వకపోవడంతో చేసేదేమీ లేక అధికారులు మిన్నుకుండి పోతున్నారు. లాభం తగ్గించుకొని కొంత తక్కువ ధరకు పరికరాలు సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

లక్ష్యానికి తూట్లు..

ప్రభుత్వం నిర్ణయించుకున్న లక్ష్యానికి

జిల్లా కరువుకు నిలయం. భూగర్భ జలాలు కూడా అంతంత మాత్రమే. ఉన్న జలాలను వినియోగించుకొని ఎక్కువ పంటలు పండించుకోడానికి బిందు సేద్యమే మార్గమని అధికారులు భావించారు. దీనికోసం స్పష్టమైన లక్ష్యాలు కూడా పెట్టుకున్నారు. అనుకోని విధంగా జీఎస్టీ రూపంలో పెద్ద దెబ్బతగిలింది. రెండు నెలలుగా బిందు సేద్యానికి సంబంధించిన పనులే జరగడం లేదు. అధికారులు దరఖాస్తులు తీసుకోడానికే పరిమితమయ్యారు. జీఎస్టీ వల్ల ఈ పరికరాలపై పడుతున్న భారం చూసి రైతులు కళ్లు తేలేస్తున్నారు. పెరిగిన భారం మోయడానికి ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో ఉన్నతమైన లక్ష్యం, రైతులకు ఉపయోగపడే పథకం మూలన పడే అవకాశం ఉంది.

- మిగతా 2లో

1450 హెక్టార్లకు పరికరాలు మంజూరు..

"జీఎస్టీ ప్రభావం వల్ల లక్ష్యాన్ని చేరుకోవడం కష్టంగా ఉంది. ఇప్పటి వరకు 1450 హెక్టార్లకు పరికరాలు మంజూరయ్యాయి. వీరికి జీఎస్టీ వర్తించదు. కొత్తగా పరికరాలు అందుకోబోయే రైతులకు జీఎస్టీ వర్తిస్తుంది."

- విద్యాశంకర్, పీడీ ఏపీఎంఐపీ, చిత్తూరు

నాయీ బ్రాహ్మణులను కించపరచొద్దు

సాక్షి, తిరుమల: టీటీడీలో విశిష్ట సేవలందిస్తున్న నాయీ బ్రాహ్మణులను కించపరచొద్దని టీటీడీ నాయీబ్రాహ్మణుల ఉద్యోగుల పరిరక్షణ సమితి డిమాండ్ చేసింది. ఆ మేరకు బుధవారం ఏపీ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.యానాదయ్య, కన్వీనర్ టీ.వెంకటేశ్వర రావు, జిల్లా అధ్యక్షుడు ఎం.విజయ్‌కుమార్, వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.పుల్లయ్య జేఈవో కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. కులాన్ని కించపరిచే విధంగా నాయీ బ్రాహ్మణులకు డబ్బులు ఇవ్వరాదంటూ మైక్ అనౌన్స్‌మెంట్, బోర్డులు వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. భక్తుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేకున్నా సోదాలతో వేధించటం సరికాదన్నారు. పీస్‌రేట్ క్షురకులకు శాశ్వత ఉద్యోగులుగా మార్చాలని కోరారు. నెలకు రూ.25 వేలు తక్కువ కాకుండా వేతనం అందించాలన్నారు. మహిళా క్షురకుల డ్యూటీలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటలు, రాత్రి 9 వరకు మాత్రమే నిర్ణయించాలని సూచించారు.

ఆరుగురూ.. అనాథలయ్యారు

కుప్పం:

నిరుపేద కుటుంబం. ఆపై అధిక సంతానం. మతి స్థిమితం లేని తల్లి ఎటో వెళ్లిపోయింది. తండ్రి అనారోగ్యంతో మృతిచెందాడు. అనాథలైన వారి పిల్లలు తమకు దిక్కెవరు దేవుడా అంటూ తండ్రి మృతదేహం వద్ద విలపించడం స్థానికుల హృదయాలను కదిలించింది. ఈ దయనీయ సంఘటన కుప్పం సమీపంలోని షికారి కాలనీలో బుధవారం చోటుచేసుకుంది. కాలనీకి చెందిన రావు (52)కు విజయ్(12), అర్జున్(10), తిరుపతి(8), చిరంజీవి(7), బాలి(6), గంగ(3) అనే ఆరుగురు పిల్లలు ఉన్నారు. భార్యకు మతిస్థిమితం లేకపోవడంతో కొద్ది రోజుల క్రితం ఎటో వెళ్లిపోయింది. ఆమె కోసం వెతికినా లాభం లేకపోయింది. సంతలో ఆట బొమ్మలు అమ్ముకుంటూ రావు తన ఇద్దరు కుమార్తెలు, నలుగురు కుమారులను పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో ఆయనకు కాలేయ సంబంధిత వ్యాధి వచ్చింది. వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో అలాగే వదిలేశాడు. ఈ క్రమంలో వ్యాధి తీవ్రమై బుధవారం మృతిచెందాడు. తండ్రి మృతదేహం వద్ద పిల్లలు బోరున విలపిస్తూ ఉండడం అందర్నీ కంటతడి పెట్టించింది. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ సుబ్రమణ్యం స్పందించారు. మానవతా దృక్పథంతో పిల్లలను ఓదార్చి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.


అంత్యక్రియలు నిర్వహిస్తున్న సర్పంచ్ సుబ్రమణ్యం

ఈ సేద్యం.. ఎలా సాధ్యం

మొదటిపేజీ తరువాయి

సర్కారే తూట్లు పొడుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మన జిల్లాలో 31,750 హెక్టార్లలో బిందు సేద్యం అమలు చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ సేద్యం చేయడానికి ముందుకు వచ్చే రైతులందరికీ డ్రిప్‌లు ఇవ్వాలని కూడా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఇందులో భాగంగా కలెక్టర్ ప్రద్యుమ్న ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం కంటే ఎక్కువ అధికారులకు పెట్టారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు కూడా రైతులను పెద్ద ఎత్తున ప్రోత్సహించారు. దాదాపు 20 వేల మంది రైతులు ఈ పరికరాలు కావాలని దరఖాస్తులు చేసుకున్నారు. సన్న చిన్నకారు రైతులు 90 శాతం, ఎస్టీ,ఎస్సీలకు పూర్తి సబ్సిడీ ఉంటుంది. ఐదెకరాలు పైబడిన రైతులకు 50 శాతం సబ్సిడీ ఉంటుంది.

విషజ్వరంతో చిన్నారి మృతి

పూతలపట్టు: విషజ్వరంతో మండలంలోని పోటుకనుమ పంచాయతీ కర్ణంవారిపల్లె గ్రామంలో బుధవారం ఒక చిన్నారి మృతి చెందింది. హరికృష్ణ , రూప దంపతులకు మోక్షిత(3) అనే కూతురు ఉంది. రెండు రోజుల క్రితం వాంతులు, జ్వరం రావడంతో మంగళవారం ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చూపించారు. బుధవారం రాత్రి జ్వరం ఎక్కువ కావడంతో ఆస్పత్రికి తీసుకెళ్లే సరికి చనిపోయిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఒక్కగానొక్క కూతురు చనిపోవడంతో కుటుంబంలో విషాదఛాయలు అమలుకున్నాయి. గ్రామంలో మరికొందరు జ్వర బాధితులు ఉన్నారు.

తపాలాలో ఖాళీలు భర్తీ చేయాలి

తిరుపతి అర్బన్: తపాలా శాఖలో ఖాళీలను భర్తీ చేయాలని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్(ఎన్ఎఫ్‌పీఈ) డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం తిరుపతి హెడ్ పోస్టాఫీస్ ఎదుట ఎన్ఎఫ్‌పీఈ యూనియన్ నాయకులు, కొందరు ఉద్యోగులు బుధవారం ఆందోళన చేపట్టారు. కమలేష్ కమిటీ చేసిన సిఫారసులను అమలు చేయాలన్నారు. స్కీమ్‌లు, టెక్నాలజీ పేరుతో ఉద్యోగులను వేధించడం తగదని శ్రీధర్ బాబు అన్నారు.

ఆటా జాతీయ అవార్డుకు కుప్పరాజు


కుప్పరాజు

నగరి: ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆటా, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) సంయుక్తంగా అందించే ఆటా జాతీయ పురస్కారానికి నగరి దక్షిణం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.కుప్పరాజు ఎంపికయ్యారు. ఆటా జాతీయ అధ్యక్షుడు బెక్కంటి శ్రీనివాసులు ద్వారా సమాచారం అందినట్లు కుప్పరాజు తెలిపారు. అక్టోబరు 8వ తేదీన భద్రాచలంలోని పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్, తానా, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో అవార్డు అందుకోనున్నారు. అక్షర క్రీడలు పుస్తక రచన చేసినందుకు కుప్పరాజుకు ఈ అవార్డు దక్కింది.

సాక్షి
మన చిత్తూరు
3 చిత్తూరు | గురువారం | ఆగస్టు | 24 | 2017

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు
లోకనాథం (అర్బన్) - 98855 06087, సుధాకర్‌నాయుడు (కలెక్టరేట్) - 91778 67505, శివప్రసాద్ (ఎడ్యుకేషన్) - 94911 69347
బాలసుందరం (రూరల్) - 9440939873, కిషోర్ (గుడిపాల) - 9440703956, హరీష్ (కార్పొరేషన్) - 81063 28325



కార్మికులకు వేతనాలివ్వండి

చిత్తూరు అర్బన్: ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు విడుదల చేయాలని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. బుధవారం ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. నాయకులు జయచంద్ర, నాగరాజన్, చంద్ర పాల్గొన్నారు.

శతజయంతి ఉత్సవాలు

చిత్తూరు ఎడ్యుకేషన్: పీవీకేఎన్ ప్రభుత్వ కళాశాలలో బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు శత జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపల్ ఆనందరెడ్డి, తెలుగు అధ్యాపకులు వాసు, పురుషోత్తం, జయచంద్ర, జయశంకర్ పాల్గొన్నారు. విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు.

రోడ్ల విస్తరణకు ప్రజల అభిప్రాయం అవసరం

చిత్తూరు అర్బన్: చిత్తూరులో ప్రజాభిప్రాయం మేరకు రోడ్లను విస్తరించాలని కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశించారు. బుధవారం మెసానికల్ రైల్వేగేటు వద్ద రోడ్డును ఎమ్మెల్యే సత్యప్రభతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఇక్కడ ఫ్లైఓవర్‌ని నిర్మించాలని ఎమ్మెల్యే కోరగా సమీప ప్రజల అభిప్రాయాన్ని తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కట్టమంచి నుంచి కలెక్టరేట్ వరకు రోడ్డు విస్తరణ పనులను చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

చెక్‌బౌన్స్ కేసులో జైలు

చిత్తూరు అర్బన్: చెల్లని చెక్కు ఇచ్చిన కేసులో చిత్తూరు నగరం వెంగళ్రావు కాలనీకి చెందిన మాణిక్యమ్మ అనే మహిళకు ఆరునెలల జైలు శిక్ష విధిస్తూ స్థానిక నాల్గవ అదనపు మునిసిఫ్ మేజిస్ట్రేట్ తీర్పునిచ్చింది. మాణిక్యమ్మ 2010లో చెందిన యుగంధర్ అనే వ్యక్తి నుంచి రూ.4 లక్షలు అప్పుగా తీసుకుంది.

రసాభాసగా మండలమీట్

– పలువురు ప్రజాప్రతినిధుల డుమ్మా

గుడిపాల: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. అధికారులందరూ మండల సర్వసభ్య సమావేశానికి వచ్చినా, పలువురు ప్రజాప్రతినిధులు మాత్రం డుమ్మాకొట్టారు. ఈ సమావేశానికి 27 మంది సర్పంచులు హాజరుకావాల్సి ఉండగా ఎనిమిది మంది రావడం, అలాగే 12 ఎంపీటీసీ సభ్యులకుగాను అయిదుగురు మాత్రమే హాజరయ్యారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ పవన్ మాట్లాడుతూ వర్షాకాలం రానున్న తరుణంలో ట్యాంక్‌లను శుభ్రపరచడమే కాకుండా పరిసరాలను కూడా శుభ్రం చేయించాలని సర్పంచులకు సూచించారు. పంచాయతీరాజ్ ఏఈ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మండలంలో సీసీ రోడ్లు పార్టీలకు అతీతంగా మంజూరు చేయడం జరిగిందన్నారు. గుడిపాలలో 126 పనులకు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. ట్రాన్స్‌కో ఏఈ భవానీప్రసాద్ మాట్లాడుతూ గతంలో చోరీలకు గురైన ట్రాన్స్‌ఫార్మర్‌ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశామన్నారు. వసంతాపురం సర్పంచ్ రెడ్డప్ప మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఏఈపై మండిపడ్డారు. అలాగే ఆరునెలల కాలంలో వసంతాపురం పంచాయతీకి రూ. 3లక్షల కరెంట్ బిల్లు ఎలా వస్తుందని ఆయనపై మండిపడ్డారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏ ఒక్కరూ కూడా సరైన రీతిలో పనిచేయడం లేదని మండిపడ్డారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు భవానీ, రెడ్డికల్యాణిలను ఆమె హెచ్చరించారు. మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సులను ఆపాలని చెప్పినా పట్టించుకోకపోవడంపై ఆమె వారిపై విరుచుకుపడ్డారు. దీంతో ఒక్కసారిగా సమావేశం గందరగోళంగా మారింది. జెడ్పీటీసీ సుమతి, ఎంపీడీఓ మల్లికార్జున్, తహసీల్దార్ బెన్నురాజ్, ఏఓ హిమబిందు పాల్గొన్నారు.



ట్రాన్స్‌కో ఏఈని నిలదీస్తున్న సర్పంచ్ రెడ్డప్ప

కుర్చివేడు పోలింగ్ బూత్ కమిటీ ఎన్నిక

వైఎస్సార్ సీపీలో పలువురు చేరిక

చిత్తూరు రూరల్: వైఎస్సార్‌సీపీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి ఎం.ఎస్ బాబు పిలుపునిచ్చారు. చిత్తూరు మండలం కుర్చివేడు పంచాయతీలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన బుధవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. టీడీపీ పాలనలో పేదలకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ సంక్షేమ పథకాలైనా ఆపార్టీ నాయకులకు మాత్రమే దక్కుతున్నాయని ఆరోపించారు. అనంతరం కుర్చివేడు పోలింగ్ బూత్ కమిటీన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కమిటీ ఇలా ..

కుర్చివేడు పంచాయతీ పోలింగ్ బూత్ పార్టీ కమిటీ కన్వీనర్‌గా గోవిందనాయుడిని ఎన్నుకున్నారు. అలాగే సభ్యులుగా సుబ్రమణ్యం, వి. మోహన్‌నాయుడు, జి. కన్నన్, కుమార్, గిరి, దామోదరం, లోకనాథనాయుడు, వెంకటేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ పత్రాన్ని మండల కన్వీనర్ రవికి అందజేశారు. వీరు పార్టీ కోసం కష్టపడి పనిచేస్తామని హామీ ఇచ్చారు.

పలువురు పార్టీలో చేరిక..

కుర్చివేడు పంచాయతీలోని టీడీపీ కార్యకర్తలు పలువురు ఎం.ఎస్ బాబు సమక్షంలో బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరిలో రేచర్ల గోవిందనాయుడు, కె. సుబ్రమణ్యం, మోహన్ నాయుడు, లోకనాథనాయుడు, ఐ. సుబ్రమణ్యం, దామునాయుడు, గిరి, చుక్కు, సురేంద్రనాయుడు, హేమంత్ కుమార్, శిఖామణి సహా మరో 14 మంది ఉన్నారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఎం.ఎస్ బాబు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రవి, నాయకులు రాజా, త్యాగరాజులు రాజేంద్రన్, జయచంద్ర, అన్బు తదితరులు పాల్గొన్నారు.



ఎం.ఎస్ బాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన కార్యకర్తలు

విధుల్లోకి జీడీఎస్‌లు

చిత్తూరు కార్పొరేషన్: వారం రోజులుగా నిరవధిక దీక్ష చేస్తున్న జీడీఎస్ ఉద్యోగులు బుధవారం విధుల్లో చేరారు. డిమాండ్లను నెలలోపు పరిష్కారిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో సమ్మె విరమించారు.

ఆర్యవైశ్యుల హర్షం

చిత్తూరు కార్పొరేషన్: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించడంతో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ గుప్తా, కార్యదర్శ ఆర్.ఆర్.మురళి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

భవిష్యం

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

అయ్యప్ప భక్తుల కోసం అదనపు రైళ్లు

తిరుపతి అర్బన్: శబరిమలై అయ్యప్పస్వామి దర్శనార్థం మాలధారణతో వెళ్లే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా దక్షిణ మధ్య రైల్వే అదనపు రైళ్లు నడపనుంది. చిత్తూరు, ఒంగోలు, నెల్లూరు, కడప జిల్లాలతో పాటు అనంతపురం సరిహద్దు ప్రాంతాలకు చెందిన అయ్యప్ప భక్తులు శబరిమలకు వెళ్లాలంటే ప్రస్తుతానికి తిరుపతి మీదుగా 3 డైలీ, 3 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నారు. ఇవికాకుండా తిరుపతి మీదుగా 36 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసేందుకు స్థానిక రైల్వే అధికారులు రైల్వే బోర్డుకు నివేదికలు పంపారు. జిల్లాలోని పడమటి మండలాలకు చెందిన మదనపల్లి, కురబలకోట, ములకలచెరువు ప్రాంతాలకు చెందిన అయ్యప్ప భక్తులు అనంతపురం జిల్లాలోని ధర్మవరం మీదుగా శబరి యాత్రకు వెళ్లడానికి కొన్ని రైళ్లు అందుబాటులో ఉన్నాయి. ఈ రైళ్ల ద్వారా ముందస్తుగా రిజర్వేషన్ చేసుకుంటే శబరి యాత్ర సుఖమయం అవుతుందని రైల్వే అధికారులు పేర్కొంటున్నారు. కార్తీక మాసంలో ఏర్పాటు చేయనున్న ప్రత్యేక రైళ్లకు కూడా వచ్చే ఏడాది జనవరి 18వ తేదీ వరకు రిజర్వేషన్లు చేసుకునే సౌలభ్యం అందుబాటులో ఉంటుందని రైల్వే అధికారులు చెబుతున్నారు.

ప్రస్తుతం తిరుపతి మీదుగా నడిచే 6 రైళ్ల వేళలు, వాటి గమ్యస్థానం వివరాలు ఇలా ఉన్నాయి..

1) ముంబై–కన్యాకుమారి(జయంతి ఎక్స్‌ప్రెస్)

ఈ రైలు 16381 నంబరుతో ప్రతిరోజూ మధ్యాహ్నం 03.10 గంటలకు తిరుపతిలో బయల్దేరి కన్యాకుమారి వరకు వెళుతుంది. అయ్యప్ప భక్తులు కొట్టాయంలో గానీ, చెంగనూర్‌లో గానీ దిగి అక్కడి నుంచి ప్రైవేటు వాహనాల ద్వారా శబరికి చేరుకోవచ్చు.

2) న్యూఢిల్లీ–తిరువనంతపురం(కేరళ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్):

ఈరైలు 12626 నంబరుతో ప్రతిరోజూ రాత్రి 08.52 గంటలకు తిరుపతిలో బయలుదేరి త్రివేండ్రం వరకు వెళుతుంది.

3) హైదరాబాద్–తిరువనంతపురం(శబరి ఎక్స్‌ప్రెస్)

ఈరైలు 17230 నంబరుతో ప్రతిరోజూ అర్ధరాత్రి 12.10 గంటలకు తిరుపతిలో బయలుదేరి త్రివేండ్రం వరకు వెళుతుంది.

4) హజరత్ నిజాముద్దీన్–తిరువనంతపురం(స్వర్ణజయంతి సూపర్‌ఫాస్ట్)

ఈ రైలు 12644 నంబరుతో ప్రతి శనివారమూ సాయంత్రం 04.50 గంటలకు తిరుపతిలో బయలుదేరి త్రివేండ్రం వరకు వెళుతుంది.

5) పాట్నా–ఎర్నాకులం(రాజేంద్రనగర్ ఎక్స్‌ప్రెస్)

ఈరైలు 16360 నంబరుతో ప్రతి గురువారమూ ఉదయం 09:50 గంటలకు తిరుపతిలో బయలుదేరి ఎర్నాకులం వరకు వెళుతుంది.

6) హజరత్ నిజాముద్దీన్–ఎర్నాకులం(మిలీనియం సూపర్‌ఫాస్ట్)

ఈరైలు 12646 నంబరుతో ప్రతి బుధవారమూ సాయంత్రం 04.50 గంటలకు తిరుపతిలో బయలుదేరి ఎర్నాకులం వరకు వెళుతుంది. ఈ రైలులో వెళ్తే కొట్టాయంలో గానీ, చెంగనూర్‌లో గానీ దిగవచ్చు.

వివిధ రైల్వేస్టేషన్ల ఎంక్వైరీ నంబర్లు

తిరుపతి:	0877–2251131, 2253380
చిత్తూరు:	08572–228131
త్రివేండ్రం(తిరువనంతపురం):	0471–2321568
కొట్టాయం:	0481–2563535

31న అన్వేషిక ప్రయోగ పరీక్షలు

తిరుపతి రూరల్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఈ నెల 31న జాతీయ అన్వేషిక ఎక్స్‌పర్‌మెంటల్ స్కిల్ టెస్ట్(ఎన్‌ఏఈఎస్‌టీ) పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇండియన్ ఫిజిక్స్ టీచర్స్ అసోసియేషన్(ఐఏపీటీ) అధ్యక్షుడు, మహిళా వర్సిటీ ఫిజికల్ సైన్సెస్ కో–ఆర్డినేటర్ ఆచార్య కృష్ణయ్య తెలిపారు. ముత్యాలరెడ్డిపల్లిలోని అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్కూల్, కళాశాల, వర్సిటీ స్థాయిల్లో నాణ్యమైన ఫిజిక్స్ విద్యను అందించేందుకు ఐఏపీటీ కృషి చేస్తోందన్నారు. ప్రయోగాత్మక ఫిజిక్స్ విద్యను ప్రోత్సాహించే కార్యక్రమంలో భాగంగా నేషనల్ అన్వేషిక నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా(ఎన్‌ఏఎన్ఐ) సంస్థతో కలిసి మూడు దశల్లో జాతీయ స్థాయి అన్వేషిక పరీక్షలు నిర్వహిస్తున్నమన్నారు. 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు స్కూల్ స్థాయి, డిగ్రీ, పీజీ విద్యార్థులకు కళాశాల స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తారని, అర్హులైన వారు గురువారం నుంచి 30వ తేదీ లోపు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ నెల 31న మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా వర్సిటీ సావేరి సెమీనార్ హాల్‌లో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి స్కూల్, కళాశాల నుంచి 10 మంది వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 95029 88833, 0877–2284525లలో సంప్రదించాలన్నారు.

31న క్యాంపస్ ఇంటర్వ్యూలు

యూనివర్సిటీక్యాంపస్: ఎస్వీయూలోని మోడల్ కెరీర్ సెంటర్లో ఈ నెల 31న క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ లోకనాథం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఇంటర్వ్యూలు ఎఫ్ఎంసీజీ సంస్థ చేపడుతోందని పేర్కొన్నారు. ఇంటర్ పాసైన వారు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు 9505023016కు ఫోన్ చేయాలని తెలిపారు.

ఎల్ఈడీ టెక్నీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ

చిత్తూరు కార్పొరేషన్: ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్, మెప్మా ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఎల్ఈడీ టెక్నీషియన్ కోర్సుకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు చలపతి తెలిపారు. చిత్తూరు నియోజకవర్గం పరిధిలో నివసిస్తూ 18–35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు. 90 రోజులు శిక్షణ ఉంటుందని, స్థానిక కొంగారెడ్డిపల్లెలోని కమిషనర్ బంగ్లా సమీపంలోని సీఆర్‌సీ బిల్డింగ్‌లోని కార్యాలయంలోని సంప్రదించాలని అన్నారు. అభ్యర్థులు రేషన్‌కార్డ్, ఆధార్‌కార్డ్, ఆరు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు వెంట తీసుకురావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9391219991, 9866769722లను సంప్రదించాలని కోరారు.

27న వీఆర్ఏల రిలే నిరాహార దీక్ష

తిరుపతి సిటీ: తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వీఆర్ఏలు ఈ నెల 27న విజయవాడలోని అలంకార్ సెంటర్ ధర్నా చౌక్‌లో రిలే నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు జిల్లా గ్రామ సేవకుల యూనియన్ ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య తెలిపారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ వీఆర్ఏలకు నెలకు రూ.6,400 జీతం ఇస్తున్నారని, అది కూడా మూడు నెలలకొకసారి ఇస్తున్నారని చెప్పారు. తెలంగాణా తరహాలో 10,500 జీతం పెంచాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి అటెండర్లుగా, వాచ్‌మన్లుగా, వీఆర్‌వోలుగా పదోన్నతులు కల్పించాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న వీఆర్ఏలు పాల్గొని దీక్షను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు నాగార్జున, ప్రసాద్, చంద్రబాబు పాల్గొన్నారు.

తిరుపతి బులియన్

బంగారం

24 క్యారెట్లు 10 గ్రాములు	₹ 29,850
22 క్యారెట్లు ఒక గ్రాము	₹ 2,770
వెండి	
హోల్‌సేల్ ధర (కిలో)	₹ 40,003
రిటైల్ వెండి ఒక గ్రాము	₹ 42.00

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	– 7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	– 15 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	– 5 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం	– 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం	– 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

చికెన్ (సుగుణ)

కిలో, రూ.లలో

ఫాంగేట్	రిటైల్	డ్రస్డ్	స్కిన్‌లెస్
81	91	130	144

మటన్, గుడ్ల ధరలు

మటన్ (1కిలో) తిరుపతిలో	₹ 460.00
కోడిగుడ్లు(100) చిత్తూరులో	₹ 375.00
చెన్నై	
కోడిగుడ్లు (100) హోల్‌సేల్	₹ 382.00

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దేశ పశ్చిమ తీరం వెంబడి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

చిత్తూరు వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

35.5 32/26.3 08°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.7	28.5
కోల్‌కతా	31.8	26.8
బెంగళూరు	28.6	20.6
ముంబై	31.6	26.4
చెన్నై	35.9	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.9/28.4	శ్రీకాకుళం	34.4/25.5
అనంతపురం	35.4/24.2	విజయనగరం	34.4/25.5
చిత్తూరు	35.3/26.0	విజయవాడ	34.3/25.2
తిరుపతి	35.3/26.0	ఖమ్మం	34.2/21.6
కడప	35.2/27.5	వరంగల్	32.9/25.0
గుంటూరు	35.2/23.8	విశాఖపట్నం	32.7/26.5
కర్నూలు	35.1/25.0	హైదరాబాద్	32.7/23.8
ఏలూరు	34.8/26.3	రంగారెడ్డి	32.7/23.8
రాజమండ్రి	34.8/26.3	మహబూబ్‌నగర్	32.7/23.0
తాడేపల్లిగూడెం	34.8/26.3	కరీంనగర్	31.8/25.6
ఒంగోలు	34.7/26.1	మెదక్	31.4/21.2
కాకినాడ	34.6/26.0	నిజామాబాద్	30.5/23.8
నల్లగొండ	34.5/24.0	ఆదిలాబాద్	29.8/22.1

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్


ఉ.06.30	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	మనసులో మాట
ఉ.11.30	పొలిటికల్ కారిడార్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్

ఉ.07.00 బొమ్మ బాట బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




మూవీస్ నౌ

ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో

ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్–2
రా.11.26 ద రింగ్




స్టార్ గోల్డ్

ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



మా మూవీస్

ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



జీ సినిమా

ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

డివైడర్‌ను ఢీకొన్న ట్రక్కు

- డ్రైవర్, ట్రక్కు యజమాని దుర్మరణం
- మృతులు కుప్పం మండల వాసులు

ఒంగోలు క్రైం/కుప్పం: నగరంలోని కర్నూల్ రోడ్డు ఫ్లైఓవర్ వంతెనపై ఉన్న డివైడర్‌ను బుధవారం మధ్యాహ్నం బొలేరో ట్రక్కు ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌తో పాటు అందులోనే ఉన్న దాని యజమాని అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. డ్రైవర్ సీజీ కృష్ణమూర్తి (33), ట్రక్కు యజమాని గోవిందరాజుల కృష్ణ(45) కుప్పం మండలం చందం గ్రామానికి చెందిన వారు. విజయవాడ నుంచి తిరిగి కుప్పం వెళ్తుండగా ప్రమాదం జరిగింది. కుప్పం నుంచి పూలు లోడు చేసుకొని తెల్లవారు జామున విజయవాడ చేరుకున్న ఇద్దరూ పూలు డెలివరీ ఇచ్చి తిరిగి కుప్పం బయల్దేరారు. ఒంగోలు కర్నూల్ రోడ్డు ఫ్లయిఓవర్ దాటుతుండగా ప్రమాదం సంభవించింది. ఎస్‌ఐ చుక్కా శివ బసవరాజు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం రిమ్స్‌కు తరలించారు. ఫ్లైఓవర్ వంతెనపై ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకం లేకుండా ట్రక్కును వంతెన పైనుంచి కిందకు తీసుకెళ్లారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ప్రమాద సమాచారాన్ని మృతుల కుటుంబ సభ్యులకు చేరవేశామని ఎస్‌ఐ శివ బసవరాజు పేర్కొన్నారు. మృతుల బంధువులు వచ్చిన అనంతరం మృతదేహాలకు పోస్టుమార్టం చేస్తామని ఎస్‌ఐ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో తల్లీబిడ్డలకు తీవ్ర గాయాలు

- ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం


గాయపడ్డ శోభారాణి


చికిత్స పొందుతున్న చిన్నారి యశ్వంత్

కురబలకోట: విద్యుత్ షాక్‌తో తల్లీబిడ్డలు తీవ్రంగా గాయపడిన సంఘటన ఆలస్యంగా బుధవారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల కథనం మేరకు.. అంగళ్లు సమీపంలోని పెద్ద కటవ గ్రామంపై 11 కేవీ విద్యుత్ లైన్ వెళుతోంది. తీగలు కిందకు వేలాడుతున్నాయి. ఈ క్రమంలో పెద్ద కటవకు చెందిన నారాయణ కొడుకు యశ్వంత్ (7) స్థానిక పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. ఆదివారం సెలవు కావడంతో పిల్లలతో కలిసి బంతితో ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో బంతి మిద్దెపై పడింది. దాన్ని తీసుకురావడానికి యశ్వంత్ మిద్దెపైకి వెళ్లాడు. అక్కడ విద్యుత్ తీగలు తగిలాయి. తీవ్రంగా గాయపడి పడిపోయాడు. మిద్దెపైకి వెళ్లిన బిడ్డ ఎంతకూ రాకపోవడంతో తల్లి డి.శోభారాణి (30) పైకి వెళ్లింది. బిడ్డ అచేతనంగా పడి ఉండడాన్ని గమనించి తీసుకు రావడానికి వెళ్లింది. ఈ క్రమంలో ఆమెకు కూడా విద్యుత్ షాక్ తగిలి ముఖానికి గాయాలయ్యాయి.


ఇళ్లపై వెళుతున్న కరెంటు లైను

చిన్నారి యశ్వంత్‌ను వెంటనే బెంగళూరు సెయింట్‌జాన్స్ ఆస్పత్రికి తరలించారు. గ్రామానికి చెందిన రమణ మాట్లాడుతూ ఊరిలోని ఇళ్లపై వెళుతున్న కరెంట్ తీగలను పక్కకు మళ్లించాలని 16 ఏళ్లుగా మొత్తుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు. గతంలో కూడా కొందరు మిద్దెపైకి వెళ్లి గాయపడ్డారని పేర్కొన్నారు. ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులను విచారించగా కరెంట్ లైన్ గురించి ఇదివరకే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

హతుడు కర్ణాటకవాసిగా గుర్తింపు


హత్యకు గురైన అశోక్‌కుమార్(ఫైల్)

మదనపల్లె సిటీ: మదనపల్లెలో మంగళవారం హత్యకు గురైన యువకుడు కర్ణాటక వాసిగా గుర్తించినట్లు వన్‌టౌన్ సీఐ నిరంజన్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని ఆంజనేయస్వామిగుడి సమీపంలోని బాహుదాకాలువ గట్టు వద్ద హత్య జరిగిన విషయం తెలిసిందే. హత్యకు గురైన వ్యక్తి కర్ణాటక రాష్ట్రానికి చెందిన కృష్ణాపురానికి చెందిన క్రిష్ణమూర్తి కుమారుడు అశోక్‌కుమార్(35)గా గుర్తించామని సీఐ తెలిపారు. ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడని పేర్కొన్నారు. అతనికి భార్య లక్ష్మి, కుమారుడు శ్రీదర్షన్ ఉన్నారని వివరించారు. ఇతను మద్యానికి బానిసై తరచూ మదనపల్లెకు వచ్చేవాడన్నారు. ఈ క్రమంలో రెండు నెలల క్రితం మదనపల్లెకు వచ్చిన అతను ఇక్కడ చిన్న చిన్న పనులు చేసుకుని వచ్చిన డబ్బుతో మద్యం సేవించేవాడన్నారు. అతని వద్ద లభించిన ఆధారాల ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని చూసి అశోక్‌కుమార్‌గా గుర్తించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని, త్వరలో నిందితులను పట్టుకుంటామని సీఐ తెలిపారు.

టీడీపీ మండల అధ్యక్షుడు, తహసీల్దార్‌పై కేసు

నాగలాపురం: టీడీపీ మండల అధ్యక్షుడు బాలాజిరెడ్డి, తహసీల్దార్ రేణుకపై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ మునిస్వామి తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ద్వారకానగర్‌కు చెందిన ఆవుల శ్రీనివాస్‌యాదవ్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశానని అన్నారు. స్థానిక స్వర్గీయ నాగమణి పార్వతమ్మకు చెందిన 2.03 ఎకరాల భూమికి ఆవుల శ్రీనివాసయాదవ్ కుటుంబ సభ్యులు 50 సంవత్సరాలుగా కౌలుదార్లుగా కొనసాగుతున్నారని అన్నారు. ఈ భూమికి ఎటువంటి వారసత్వపు హక్కులు, హక్కు పత్రాలు లేని బాబుమొదలియార్ అనే వ్యక్తి 1బి రికార్డు, పట్టాదారు పాసు పుస్తకాన్ని పొంది ఆన్‌లైన్‌లో పొందు పరుచుకుని మోసం చేశాడని తెలిపారు. ఇదే భూమిని టీడీపీ మండల అధ్యక్షుడు బాలాజిరెడ్డి కొనుగోలు చేసి తహసీల్దార్ రేణుక ద్వారా పట్టాదారు పాసుపుస్తకంలో పొందుపరుచుకుని ఆన్‌లైన్‌లో ఎక్కించుకున్నారని పేర్కొన్నారు. ఎటువంటి హక్కు పత్రాలు లేకుండానే పాసుపుస్తకంలో నమోదు చేసుకున్నారని ఫిర్యాదు మేరకు బాబుమొదలియార్‌ను ఎ1 గాను, బాలాజిరెడ్డిని ఎ2గాను, వీరికి సహకరించినందుకు తహసీల్దార్ రేణుకను ఎ3 పేర్కొంటూ కేసు నమోదు చేశామని తెలిపారు. నాగలాపురం రైతు నారాయణశెట్టికి సంబంధించిన 6.69 ఎకరాల భూమికి రిజిస్ట్రార్ కార్యాలయ లావాదేవీలు లేకుండానే మోసపూరితంగా తన పట్టాదారు పాసుపుస్తకంలోకి రెవెన్యూ అధికారుల సహకారంతో పొందుపరచుకొని ఆన్‌లైన్‌లో ఎక్కించి 1బి హక్కులను పొందడంపై టీడీపీ మండల అధ్యక్షుడు బాలాజిరెడ్డిపై మరో కేసును నమోదు చేశామని ఎస్‌ఐ తెలియచేశారు.

తిరుమలలో భక్తుడి అదృశ్యం


మునినారాయణప్ప

సాక్షి, తిరుమల: కర్ణాటక చిక్‌బళ్లాపూర్ జిల్లా చింతామణి తాలూకా దొడ్డపురానికి చెందిన మునినారాయణప్ప (55) తిరుమలలో అదృశ్యమయ్యారు. ఈ నెల 18వ తేదీన ఆయన తప్పిపోయినట్టు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదుచేశారు.

తమిళనాడు రేషన్ బియ్యం స్వాధీనం

పుత్తూరు: తమిళనాడు రేషన్ బియ్యాన్ని పుత్తూరు రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన పుత్తూరులో జరిగింది. ఆర్పీఎఫ్ ఏఎస్‌ఐ జయకుమార్ కథనం మేరకు.. తమిళనాడు రేషన్ దుకాణాల్లో సరఫరా చేస్తున్న బియ్యాన్ని కొందరు చెన్నై నుంచి వచ్చే రైళ్లలో పుత్తూరుకు తరలించి అధిక ధరకు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఆర్పీఎఫ్ సిబ్బంది తనిఖీలు నిర్వహించగా 107 సంచుల్లో ఉన్న సుమారు 2,050 కేజీల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. తిరువళ్లూరుకు చెందిన స్పెషల్ డెప్యూటీ తహసీల్దార్ నిత్యానందానికి బుధవారం అప్పగించారు. ఈ దాడుల్లో ఆర్పీఎఫ్ సిబ్బంది ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

మహా గణపతి..

భద్రంతే స్మరామి

■ మండపాల నిర్మాణం కీలకం ■ విద్యుత్ సరఫరా, ఏర్పాట్లలో జాగ్రత్తలు అవసరం
■ పోలీసుల అనుమతి తప్పనిసరి

వినాయకచవితి వస్తుందంటే ఊరూ వాడా సందడే. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ఎంతో ఉత్సాహం.. యువత కేరింతలు. వీధుల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించే మండపాల వద్ద జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి ఇబ్బందులుండవు. జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. విద్యుత్, ఆరోగ్యశాఖ, కాలుష్య నియంత్రణ మండలి సైతం పర్యావరణ పరిరక్షణ కోసం విస్తృతంగా అవగాహన కల్పిస్తోంది. నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు సూచించారు. - చిత్తూరు అర్బన్



మండపం వద్ద ఇలా..

వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు మండపాల నిర్మాణమే ప్రధానం. దీనిపై గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసు శాఖ దృష్టి సారించింది. ఏ మాత్రం ఏమరుపాటుతో మండపం కాస్త పక్కకు వాలినా అశుభంతో పాటు ప్రమాదం కూడా ఏర్పడే అవకాశముంది. ఇటీవల జిల్లాలో ఓ మోస్తరు వర్షాలు పడుతుండడంతో మండపాలను వీలైతే ఇనుప రాడ్లు, పెద్దపాటి కొయ్యలతో నిర్మించాలని పోలీసులు సూచనలిస్తున్నారు. పైభాగం తడవకుండా టార్పాలిన్ కప్పేయాలి. మండపానికి అవసరమైన విద్యుత్‌ను చౌర్యం చేయకుండా సమీపంలో ఉన్న విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించాలి. చిన్నమొత్తంలో డిపాజిట్‌ను కట్టించుకుని అధికారులు తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నారు. ఇక విగ్రహాలను డీసీఎం, ట్రాక్టర్ ట్రాలీలలో ప్రతిష్ఠిస్తే ఉత్సవాల అనంతరం నిమజ్జనం సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడవు.

ఇవి కీలకం..

- మండప పరిసరాల్లో వీలైతే తాత్కాలిక సీసీ కెమెరాలను నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలి.
- దీని వల్ల చోరీలను నియంత్రించడంతోపాటు నేరాలు జరగకుండా ముందస్తు నిఘా ఉంచినట్లు అవుతుంది.
- వేదికలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి పోలీసుల అనుమతి తప్పనిసరి.
- సౌండ్ సిస్టమ్‌ను ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలి. వృద్ధులు, చిన్నపిల్లలు, విద్యాసంస్థలున్న చోట మితశబ్దంతో వాడాలి.
- మండపాల పక్కన ఉన్న విద్యుత్ తీగల నుంచి నేరుగా కనెక్షన్లు తీసుకోకూడదు. ఇది విద్యుత్ చౌర్యం కిందకు వస్తుంది.
- మండపాల వద్ద స్థానికులు కమిటీగా ఏర్పడి భద్రతను పర్యవేక్షించడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలి.

నిమజ్జనానికి నీళ్లేవి..



జిల్లాలో వర్షాభావం దృష్ట్యా వినాయక నిమజ్జనానికి పలు పట్టణాలు, నగరాల్లో నీళ్లు కనిపించడం లేదు. ప్రధానంగా చిత్తూరు, మదనపల్లె, నగరి, పుత్తూరు మున్సిపాలిటీల్లోని చెరువుల్లో నీళ్లు లేవు. దీంతో భక్తులు విగ్రహాలను ఎక్కడ నిమజ్జనం చేయాలో అర్థం కాక ఇబ్బంది పడుతున్నారు. విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సిన మున్సిపల్ యంత్రాంగం ఇంకా మేల్కోలేదు. ఇప్పటికైనా తాత్కాలిక కుంటలు ఏర్పాటు చేసి నీళ్లను నింపి భక్తుల మనోభావాలు కాపాడాల్సిన అవసరం ఉంది.

పోలీసు శాఖ సిద్ధం



జిల్లావ్యాప్తంగా వినాయకచవితి కోసం పోలీసు శాఖ నుంచి అన్ని ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేశాం. ప్రతి సబ్ డివిజన్‌లో డీఎస్పీ స్థాయి అధికారి చవితి ఏర్పాట్లను, నిమజ్జనాన్ని పర్యవేక్షిస్తారు. వీధుల్లో విగ్రహాలు పెట్టే కమిటీలు పోలీసు శాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సిందే. జిల్లాలో చవితి కోసం దాదాపు 5వేల మంది సిబ్బందిని సమాయత్తం చేశాం. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది ఏర్పడినా ప్రజలు ఫోన్ 100, పోలీసు వాట్సాప్ 9440900005 నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చు.

- రాజశేఖర్‌బాబు, ఎస్పీ, చిత్తూరు

నాడు నేడు

25 సంవత్సరాల కిందట కాణిపాకం ఆలయం ముఖచిత్రం



నేటి ఆలయ ముఖచిత్రం..



ఓ మట్టి గణప

నీ బంటు

వివిధ రూపాల్లో పరా
కలిగిస్తున్నాం. వినాయక
ఈ పరిస్థితి ఎక్కువ కనిపి
ణాన్ని కలుషితం చేయకుండ
పండుగను ఆస్వాదించాలనే
కొంతకాలంగా పెరిగింది. ఇ
కొందరు మట్టితో తయారు
ఉచితంగా అందిస్తున్నారు. ఏ
వృత్తిగా స్వీకరించి పర్యా
కృషి చేస్తున్నారు. రసాయ
కేవలం భూమిలో ఇంకిపో
హాలను తయారుచేస్తున
ప్యారిస్, రసాయన రంగు
ఏర్పడే ముప్పుపై అవగాహ
రేపటి మంచి కోసం
వేద్దాం..మట్టి గణప

పీఓపీతో వాతావరణ కాలుష్యం

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన
పలు ఇబ్బందులు ఉన్నాయి. అవి సం
కుండా అలాగే ఉండిపోతాయి. నీరు, భ
చేస్తాయి. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాల
ణ హితం కోరి పన్నెండేళ్లుగా మట్టి వి
ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.
- బిందు, సీ

గణనాథుని సేవకుడ

శ్రీకాళహస్తి: వినాయకస్వామి సేవకుడ
పతి ఎంపీ వెలగపల్లి వరప్రసాద్‌రావు
పొన్నాలమ్మ ఆలయంలో బుధవారం
సురేంద్రకుమార్‌రెడ్డి మట్టి వినాయక వి
కార్యక్రమానికి హాజరైన ఎంపీ మాట్లాడ
వినాయకచవితికి ముందు రోజు వంద
హాలను ఉచితంగా పంపిణీ చేయడం అ
హస్తి మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచు
మార్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని
స్థానం చైర్మన్ పోతుగుంట గురవయ్య
వెలగపల్లి వరప్రసాద్‌రావు ఈ కార్య
విచ్చేయడం సంతోషంగా ఉందని పేర
మాట్లాడుతూ ఐదు విగ్రహాలతో ప్రారం
హాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.



విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ వరప్రసాద్

...య్య
...మేమయ్య..

- పర్యావరణ పరిరక్షణే అభిమతం
- ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను దూరం పెడుతున్న జనం
- మట్టి విగ్రహాలపై చైతన్యం

...్యావరణానికి నష్టం ...చవితి సంబరాల్లో ...స్తోంది. వాతావర ...ా సహజ సిద్ధంగా ... ఆలోచన జిల్లాలో ...ందులో భాగంగా ...చేసిన విగ్రహాలను ...టా కొందరు ఇదే ...వరణ పరిరక్షణకు ...నాలు వాడకుండా ...మే మట్టితోనే విగ్ర ...్నారు. ప్లాస్టర్ ఆఫ్ ...ల వినియోగంతో ...న కల్పిస్తున్నారు. ... అందరం అడుగు ...తికి జై కొడుతాం.



మదనపల్లె రూరల్ : వినాయకచవితి పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా ఆధ్యాత్మిక ఉత్సాహం నింపే పండుగ. మూడు నుంచి తొమ్మిదిరోజులు పాటు ఉత్సవాలు చేస్తారు. ఇదంతా బాగానే ఉన్నా. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలే ప్రకృతికి, మానవాళికి ప్రమాదకరంగా మారుతున్నాయి. నిమజ్జనం చేసిన విగ్రహాలు నెలల తరబడి నీటిలో కరగక పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. మట్టి గణపయ్యలపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు, కాలుష్యనివారణ బోర్డు, పత్రికా యాజమాన్యాలు విరివిగా ప్రచారం నిర్వహిస్తుండడంతో ప్రజల్లో చైతన్యం పెరుగుతోంది. మదనపల్లెలో విద్యార్థులు, విగ్రహాల తయారీ దారులు మట్టి విగ్రహాలపై చైతన్యం తీసుకు వస్తున్నారు. తిరుపతి, పలమనేరు, శ్రీకాళహస్తిలో కూడా మట్టి విగ్రహాలపై పలు సంస్థలు అవగాహన కల్పిస్తున్నాయి. బుధవారం మట్టి విగ్రహాలను పంపిణీ కూడా చేశాయి.

...ం..

...విగ్రహాల నిమజ్జనంతో ...వత్సరాల తరబడి కరగ ...ూమి కాలుష్యంతో హాని ...నే పూజించాలి. పర్యావర ...గ్రహాలను తయారుచేస్తూ

...ప విద్యార్థిని, మదనపల్లె


మట్టి విగ్రహాల పూజే శ్రేష్టం..

చవితి పూజలో మట్టి విగ్రహంతో చేసే పూజ శ్రేష్టం, శ్రేయస్కరం. ఇది తరతరాల నుంచి వస్తున్న సంప్రదాయం. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన విగ్రహాలు ఆకర్షణీయంగా, చూసేందుకు బాగా ఉంటాయన్న మాట తప్పితే మట్టి విగ్రహాలలో ఉన్న కళ, ప్రసన్నత ఉండదు. ఇప్పుడిప్పుడే వీటి కొనుగోలుపై ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు.

-మునెప్ప, విగ్రహాల తయారీదారుడు

...ు సురేంద్ర

...సురేంద్రకుమార్‌రెడ్డి అని తిరు ...కొనియాడారు. పట్టణంలోని ... జాతీయ టూరిజం డైరెక్టర్ ...గ్రహాలను పంపిణీ చేశారు. ఈ ...ంతూ 22 ఏళ్లకు పైగా ఏటా ...ల సంఖ్యలో వినాయక విగ్ర ...భినందనీయమన్నారు. శ్రీకాళ ...రెడ్డి మాట్లాడుతూ సురేంద్రకు ...ర్కొన్నారు. శ్రీకాళహస్తి దేవ ...ాయుడు మాట్లాడుతూ ఎంపీ ...క్రమానికి ముఖ్య అతిథిగా ...్కన్నారు. సురేంద్రకుమార్‌రెడ్డి ...భించి ఈ ఏడాది 1008 విగ్ర ...వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా అధికార



ప్రతినిధి అంజూరు శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ పార్థసారథి, ప్రముఖ న్యాయవాది రాజ్‌గోపాల్, టీటీడీ భక్తి భావాల ప్ర చార ప్రతినిధి రాజ్‌కుమార్, పలువురు పట్టణ పెద్దలు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలు పెడితే సన్మానం



సుబ్బారెడ్డి, డీఎస్పీ

చిత్తూరు అర్బన్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా చవితి రోజున మట్టి గణపతి ప్రతిమలు ప్రతిష్టించే వారిని ప్రోత్సహించడానికి చిత్తూరు పోలీసులు చొరవ చూపిస్తున్నారు. ఇప్పటికే చిత్తూరు నగరంలో దాదాపు 150 ప్రాంతాల్లో వినాయక విగ్రహాలు పెట్టనున్నట్లు పోలీసు వద్ద గణేష్ ఉత్సవ కమిటీలు అనుమతి తీసుకున్నారు. ప్లాస్టర్ ప్యారిస్ విగ్రహాలు పెట్టకుండా మట్టి విగ్రహాలు ప్రతిష్ఠించాలని పలుమార్లు పోలీసులు చెబుతున్నా చాలా మంది పట్టించుకోవడంలేదు. నిర్వాహకుల ఆలోచన విధానంలో మార్పు తీసుకొచ్చేందుకు చిత్తూరు డీఎస్పీ సుబ్బారావు వినూత్నంగా ఆలోచించారు. మట్టి విగ్రహాలు ప్రతిష్ఠించే ప్రతి ఒక్కరినీ నిమజ్జనం పూర్తయిన తరువాత సన్మానిస్తామని ఆయన ప్రకటించారు. 'పీవోపీ విగ్రహాల వల్ల భవిష్యత్తులో ప్రజలకు నీళ్లు దొరకవు. దేవుడి పేరు చెప్పుకుని ప్రకృతిని నాశనం చేయ వద్దని చెప్పడానికే మట్టి విగ్రహాలు పెట్టే వారిని నలుగురి ముందు సన్మానించాలని నిర్ణయించాం. భవిష్యత్తులో ప్రజల్లో తప్పకుండా మార్పు వస్తుంది' అని సుబ్బారావు పేర్కొన్నారు.

అలా? వదిలేయొద్దు

- వ్యసనంగా మారుతున్న మొబైల్, వీడియో గేమ్‌లు
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న తల్లిదండ్రులు
- జాగ్రత్తగా ఉండాలంటున్న నిపుణులు



పిల్లలు స్మార్ట్‌మొబైల్, టీవీలకు అతుక్కుపోతున్నారు. గతంలో పోకిమాన్‌గేమ్‌తో పలు అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోగా.. ఇప్పుడు బ్లూవేల్ గేమ్ డేంజర్‌గా మారింది. ఉన్మాదభరిత గేమ్స్, వీడియోలను పిల్లలు చూస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఆడే ఆటలతో కలివిడితనంతో పాటు లోకం పోకడ అర్థమవడంతో పాటు ఆరోగ్యానికి మంచిది. నేటి బిజీ లైఫ్‌లో పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు చూసీచూడనట్లు వ్యవహరించడం భవిష్యత్‌లో ప్రమాదమని, ముందుగానే జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.

అరచేతిలోనే అంతా

జిల్లాలో ఏడు నుంచి 30 సంవత్సరాలు వయస్సున్నవారు దాదాపు పదిలక్షల మందికి పైగా ఉంటారు. మొబైల్స్ ఉన్నవారు 20 లక్షల వరకు ఉన్నట్లు అంచనా. అందులో సుమారుగా పదిలక్షల వరకు స్మార్ట్‌ఫోన్స్ వాడుతున్నారు. ఇందులో హై మెగాపిక్సెల్, ఇంటర్నెట్ కనెక్షన్లు ఉన్నవారు దాదాపు ఐదు లక్షలమందికి పైగా ఉంటారని అంచనా.



చిత్తూరు కార్పొరేషన్ :

పెరిగిన టెక్నాలజీ, వేగవంతమైన నెట్ సౌకర్యంతో సమస్త సమాచారం చిటికెలో తెలుస్తోంది. అశ్లీల వీడియోలు, ప్రమాదకర వీడియోగేమ్స్ సులభంగా చూసే అవకాశం ఉంటోంది. ప్రైవేటు వీడియోలు యూ ట్యూబ్‌లో దర్శనమిస్తున్నాయి. మొండిగా మారుతున్న పిల్లలను, ఇంట్లో ఒంటరిగా ఉండే పిల్లలను తల్లిదండ్రులు ఓ కంట కనిపెడుతూ ఉండాలి. వారితో కొంత సమయం గడపాలి. వారితో స్నేహంగా ఉంటూ సైట్లు, బ్రౌజింగ్ విషయాలను అడుగుతూ ఉండాలి. ఇంట్లో ఇంటర్నెట్ ఉండడం మంచిదే కానీ వ్యక్తిగత గదుల్లో కాకుండా లివింగ్ రూంలో కంప్యూటర్‌ను అమర్చాలి. పిల్లలకు చెడు ప్రభావాన్ని కలగజేసే గేమ్స్, టీవీ కార్యక్రమాలను చూడనివ్వకపోవడం మంచిది. కనీసం వారాంతాల్లో వారితో ఎక్కువ సమయం గడపాలి. వారి మొబైల్ వాడకాన్ని గమనిస్తుండాలి. పిల్లలను చిన్నప్పటి నుంచి గారాబంగా పెంచుతుండడంతో పెంకి పట్టు పడుతున్నారు. పిల్లల చేతికి సెల్‌ఫోన్, టీవీ రిమోట్ ఇచ్చేస్తే చాలు అనే ధోరణి తల్లిదండ్రుల్లో కనిపిస్తోంది. ఇది ఎంత మాత్రం మంచిది కాదంటున్నారు నిపుణులు. టీవీలు, వీడియోగేమ్స్, సెల్‌ఫోన్‌లో గేమ్స్‌లో పగ, ద్వేషం పెంచేవి, ఇవి పిల్లల్లో బలంగా నాటుకుపోతున్నాయి. పలు చానళ్లలో డబుల్ మీనింగ్ డైలాగ్స్‌లతో సీరియల్స్, ప్రొగ్రామ్స్ వస్తున్నాయి. వీటిని టీవీల్లో, మొబైల్ చూస్తుండడంతో పిల్లల మానసిక ప్రవృత్తిపై విపరీత ప్రభావం చూపించే ప్రమాదం ఉంది.

అప్రమత్తత అవసరం:

టెక్నాలజీ పరంగా మంచి ఎంత ఉందో.. చెడు అంతే ఉంది. ముఖ్యంగా మొబైల్, వీడియోగేమ్స్ ఆడడం పిల్లల్లో చురుకుతనం పాటు పెంకితనం పెరుగుతుంది. రానురాను ఆటలు వ్యసనంగా మారి జ్ఞాపకశక్తి తగ్గుతుంది. పిల్లల పెంపకంపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపడం లేదు. పిల్లలను పొగడడం అలవాటుగా మారుతోంది. అది మంచి పద్ధతి కాదు. వారు ఆడే ఆటలు, ఇంటర్‌నెట్‌లో ఏమి చూస్తున్నారో పర్యవేక్షించాలి. ఉన్మాదభరిత గేమ్స్, వీడియోలను పిల్లలు చూడకుండ జాగ్రత్తలు తీసుకోవాలి.

- ప్రసాద్, సైకాలజిస్టు.



బ్లూవేల్ సూసైడ్‌గేమ్.. పేరులోనే ప్రమాదం దాగి ఉన్న ఈ మొబైల్ గేమ్ ఆడే పిల్లలు, టీనేజర్స్ ఆత్మహత్యలకు పాల్పడడం ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. ఒక్క రష్యాలోనే 130 మంది యువకులు ఈ గేమ్ ఆడి ఆత్యహత్య చేసుకున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. మన దేశంలోని పశ్చిమబెంగాల్‌లో ఓ పదిహేనేళ్ల బాలుడు తలకు ప్లాస్టిక్ కాగితం, మెడ చుట్టూ తువ్వాలు బిగించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మధ్యప్రదేశ్‌లో ఏడో తరగతి విద్యార్థి ఇదే గేమ్ ఆడి చాలెంజ్‌లో భాగంగా పాఠశాల భవనం పైనుంచి దూకి దుర్మరణం పాలయ్యాడు. మనదేశంలో నలుగురు ఆత్మహత్యకు పాల్పడడం చర్చనీయాంశమైంది.



డేంజర్స్ బ్లూవేల్ గేమ్

28 నుంచి ప్రత్యేక సాధికారిత సర్వే

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలో గతంలో నిర్వహించిన ప్రజాసాధికారిత సర్వేలో నమోదు కాని వారిని ఈ నెల 28 నుంచి 30 వరకు ప్రత్యేక సర్వే ద్వారా నమోదు చేయనున్నట్లు కలెక్టర్ ప్రద్యుమ్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం ఆయా మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్ కార్యాలయాల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఇదివరలో ప్రజాసాధికారిత సర్వేలో నమోదు కాని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

28న టీటీడీలో వస్త్రాల వేలం

తిరుపతి అర్బన్: తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన టవళ్లు, లుంగీలు, శాలువాలు, బెడ్‌షీట్లు తదితర వస్త్రాలను ఈ నెల 28న టెండర్ కమ్ వేలం ద్వారా విక్రయించనున్నట్లు టీటీడీ మార్కెటింగ్ అధికారులు తెలిపారు. 10 లాట్లు (1,118 నెంబర్లు)గల వస్త్రాలకు తిరుపతిలోని మార్కెటింగ్ విభాగం జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఈ-వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.500 ఈఎండీగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. టీటీడీ ఈవో పేరున తీసిన రూ.100డీడీని జతచేసి టెండర్ షెడ్యూల్ పొందాలని కోరారు. వివరాలకు టీటీడీ మార్కెటింగ్ కార్యాలయంలో 0877-2264429, 2264221లలో సంప్రదించాలని తెలిపారు.

విధులకు గైర్హాజరై న్యాయవాదుల నిరసన


తిరుపతిలో నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

తిరుపతిలీగల్: రాష్ట్ర న్యాయవాదుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు తిరుపతి న్యాయవాదులు బుధవారం విధులకు హాజరుకాలేదు. ఇటీవల హైకోర్టు 2012 సంవత్సరం ముందు ఉన్న కేసులన్నింటినీ 2018 మార్చి 31తేదీ లోపు పరిష్కరించాలంటూ రాష్ట్రంలోని కిందికోర్టులకు ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా న్యాయమూర్తులకు, న్యాయవాదులకు ఒత్తిడి పెరిగింది. ఈ క్రమంలో న్యాయవాదులు బుధ, గురువారం విధులు బహిష్కరించాలని తీర్మానించారు. తిరుపతి న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు చెన్నకేశవులురెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి న్యాయవాదులు బుధవారం నిరసన తెలియజేశారు. వారు మాట్లాడుతూ కక్షిదారులకు సత్వర న్యాయంతో పాటు నాణ్యమైన తీర్పులు అందించాల్సిన అవసరం ఉందన్నారు. మౌలిక వసతులు, న్యాయమూర్తుల నియామకాలు, కోర్టు సిబ్బంది నియామకాలు లేక చాలా న్యాయస్థానాల్లో అనేక ఇబ్బందులు ఉన్నాయన్నారు. సమస్యలను హైకోర్టు గుర్తించి ఉత్తర్వుల్లో సవరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి న్యాయవాదుల సంఘ ఉపాధ్యక్షుడు వి.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి తిమ్మారెడ్డి, జాయింట్ సెక్రటరీ రాజశేఖర్, కోశాధికారి హరినాథ్, పీఆర్వో ఉమాపతి, రాష్ట్ర న్యాయవాది పరిషత్ ప్రధాన కార్యదర్శి వజ్రాల చంద్రశేఖర్, న్యాయవాదులు ఐ.చంద్రశేఖర్‌రెడ్డి, రాజారెడ్డి, రాజేష్, మునెయ్య, రుక్మాంగదరావు తదితరులు పాల్గొన్నారు.

పారామెడికల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి (అలిపిరి): ఎస్వీ మెడికల్ కళాశాల పరిధిలో పారామెడికల్ డిప్లమో కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమణయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బైపీసీ ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. డీఎంఎల్‌టీ, డీఎల్‌ఐటీ, డీవోఏ, డీపీఈఆర్‌ఎఫ్‌యూ, డీఆర్‌జీఏ, డీడీఆర్, కార్డియాక్, డీఈసీజీ, డీఏఏఎస్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. సెప్టెంబర్ 5 తేదీలోపు www.appmb.org వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సెప్టెంబర్ 15న కౌన్సెలింగ్ ఉంటుందని, అందులో ఎంపికైన అభ్యర్థులకు అక్టోబర్ 3వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ADMISSIONS

■ అను (VOC) జూనియర్ కాలేజ్, టాఫే బిల్డింగ్ RGT రోడ్డు, తిరుపతి లో10thపాస్/ఇంటర్ ఫెయిల్ విద్యార్థులకు MPHW(F) నర్సింగ్, MLT, కంప్యూటర్ సైన్స్, హోటల్ మేనేజ్‌మెంట్, ఫిజియోథెరపి కోర్సులకు స్పాట్ అడ్మిషన్స్,9440511697, 0877-2239569. [T-5242]

COMPUTER EDUCATION

■ **JOB ORIENTED JAVA** Course by Real Time Experienced faculty Wanted Receptionist with Good Verbal & Written Communication, TPT ✆ 8977615145 [T-845933]

DISTANCE EDUCATION

■ X or Inter Fail or Pass లేదా 18 సం॥లు నిండిన వారు రాయలసీమ యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Com (Com. Apli), BBM చేసుకొనే ఆఖరి అవకాశం Exams in Jan/Feb R.S.Hari, TPT ✆ 9247335670 [T-412]

ONE SITTING

■ 10th/Inter Fail? 21yrs Direct Degree (BA,B.Com,B.Sc),Ag B.Sc,B.Tech, Diploma with Regular campus student Exams: Oct17, Education World, TPT, 9515439659. [T-4084]

Real Estate

FLAT FOR SALE

■ తిరుపతి-రేణిగుంట రోడ్డు నందు R.K.Hundai Showroom వెనుక ప్రదీప్తి రెసిడెన్సీలో 2 & 3 BHK Flats 5th Floor నందు అమ్మకమునకు కలవు. ✆ 96524 30332. [T-71]

HOUSE FOR SALE

■ తిరుపతి అవిలాలలో నూతన భవనము స్కూల్, కాలేజి, హాస్టల్, ఆఫీసులకు అనువుగా వున్నది అమ్మబడును. సంప్రదించండి సెల్: 9505525225. [T-845985]

■ తిరుచానూరు, వసుందరనగర్ ప్లాట్ నెం.4 డి.నెం.1-50/39/54, SVP కాలనీ 50 అం॥లలో 33 అం॥ బిల్డింగ్, కార్ పార్కింగ్‌తో అమ్మబడును. సెల్: 9440879160, 9515729410. [T-5251]


PLOT FOR SALE

■ M.M.Homes & Developers వారి తిరుపతి రాయలచెరువు రోడ్డు Tuda అప్రూవల్ కలిగిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో Plots అమ్మకమునకు కలవు.స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9885188510, 9032875777. [T-2234]

■ అమరావతి రాజధానికి 5 కి.మీ. దగ్గరలో 500 గజాలు అమ్మబడును. అమరావతి టు గుంటూరు హైవే ప్రక్కన తుళ్ళూరు, తాటికొండ దగ్గర గృహ నిర్మాణానికి అనువైన ప్లాటు. ✆ 94915 86009 [B-599164]

■ తిరుపతి నరసింహతీర్థం రోడ్డు మహతికి దగ్గరG+5 (16.800 Sqft) 40 Executive PGరూమ్స్,అటాచ్‌బాత్‌రూం,లిఫ్ట్, పార్కింగ్, మినరల్ వాటర్, జనరేటర్, సోలార్ వాటర్ హీటర్ సౌకర్యాలతో అద్దెకు ఇవ్వబడును.✆ 99499 29883, 98490 96613. [T-2256]

HEALTH CARE



DIABETOLOGIST

■ డా॥నాగమ్మ హాస్పిటల్, మల్టీస్పెషాలిటీ సెంటర్, షుగర్, డయాబెటిస్ సంబంధిత సమస్యలు, డయాబెటిక్ ఫుట్‌కేర్, Diabetic Unhealed wounds, జ్వరం, బి.పి. సం:భవానీ నగర్,తిరుపతి ✆ 0877-2226533. [T-845972]

WEIGHT LOSS

■ 5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పు లు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14278]

TOURS & TRAVELS



యాత్రా స్పెషల్

■ తేది 2/9 గోవాటూర్ 3రో.4,500/-, 10/9, 14/9,18/9 కావేరి పుష్కరాలు 3రో. 3,500/- (తమిళనాడు), 18/9 కావేరిపుష్కరాలు5రో. 5,000/- (కర్ణాటక). InfiTurism, Tirupati, 7730810126. [T-845989]

Wanted

■ **Wanted** receptionist in Computer Institute on Urgent basis Contact: 9030352525 [T-823191]

■ తిరుపతిలో పనిచేయుటకు 4 వీలర్ లైసెన్స్, అనుభవం ఉన్న డ్రైవర్ కావలెను. తిరుపతి వారు మాత్రమే అర్హులు. సెల్: 9032281045 [T-5252]

■ **Delivery Boys for Cordial Couriers** Take Home: Rs.12000/- - Rs.15000/- *T&C Including Allowances & Incentives, Requirment: Bike, Driving Licence, Smart Phone ✆ 8096977706 [T-2980]

■ చిత్తూరు జిల్లా మహల్ BSA హాస్పిటల్ నందు పనిచేయుటకు నర్సులు కావలెను. అనుభవము కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సెల్: 9440449625 [T-2981]

■ కొత్తగా ప్రారంభించిన మా కంపెనీలో పనిచేయుటకు 39 స్త్రీ/పు.లు కావలెను.జీ:9600+DA 4200 +ఫ్రీరూం,అ:SSC/ఇంటర్/డిగ్రీP/F. సింధూ ప్రమోషన్స్,K.K.Layout,TPT, 9704418848. [T-863270]

■ హైదరాబాద్‌లో 5స్టార్ హోటల్స్‌లో సర్వీస్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీ: 12,000 -13,900 /-రూం+ భోజనం సౌకర్యం సాత్విక ఎ॥ ప్రైజెస్, రె॥బజార్, Sec. 9030276056, 9010365443. [H-693394]

■ Wanted Typist (Girls Only) , Nursing and OT Staff, Shanvi Diagnostics. Besides Chandana Ramesh Shopping Mall, Bhavani Nagar, TPT, 9642495761, 9392260006. [T-5230]

■ కంప్యూటర్ వున్న వారికి Home based Data Entry woks, Form Filling, Pages Typing,Address Typing,HTML Taging, Earn 10K-25K,తిరుపతి, 9052369225. [T-2646]

■ Meat and Eat Family Restuarant నందు పనిచేయుటకు Inter చదివిన అమ్మాయిలు /అబ్బాయిలు కావలెను. Sal: 7 to 10,000 . ✆ 9963747404. [T-5237]

■ తిరుపతి ప్రముఖ లాడ్జిలో పనిచేయుటకు అనుభవం కల్గిన మేనేజర్స్ జీ:8000, రూం బాయ్స్, జీ:5,500 కావలెను. రూం + భోజన వసతి, ✆ 8309558796. [T-2687]

■ Wanted Urgently Qualified Lady Teachers to Teach UKG and 1st Class, Tirupati, Cell: 8801118855. [T-845932]

■ తిరుపతిలో పేపర్ రోల్స్ తయారు చేసే కంపెనీలో పనిచేయుటకు బాయ్స్ కావలెను. వయస్సు: 25 సం॥లోపు, అరుణచల పేపర్ రోల్స్, బేరివీధి, తిరుపతి ✆ 9989264478. [T-5244]

■ చిత్తూరు జిల్లా కలకడ పట్టణంలో బ్యాంకు నందు నైట్ వాచ్‌మెన్‌గా పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్ అర్జంటుగా కావలెను. రోజుకి 8 గం॥ డ్యూటీ సెల్: 9182049063 [T-5243]

■ **Wanted** M.Sc & B.Sc Nursing Faculty. Attractive Salary, Food & Accommodation Free. Tpt. Cell: 9701893939, 7207273333 [T-5249]

■ **SCB** చికెన్ & మటన్ స్టాల్ నందు పని చేయుటకు అనుభవము గల కట్టర్లు కమ్ డ్రస్సింగ్ చేయువారు కావలెను. జీతం 12,000/- రూం + భోజనం ఫ్రీ. ఆసక్తిగల వారు తమ బయోడేటా + ఆధార్ కార్డుతో ఇంటి పెద్దవారిని తీసుకొని నేరుగా సంప్ర దించండి. 28-8-2017 లోపు జాయిన్ అయ్యే వాళ్ళు మాత్రమే ఫోన్ చేయండి. సంజయ్ గాంధీ నగర్ పొదలకూరు రోడ్, నెల్లూరు. ఫోన్ : 0861-2327867, 97004 27869. [NA-9691]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించండి

- ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ దినేష్‌కుమార్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ప్రద్యుమ్న, జేసీ గిరిషా తదితరులు

చిత్తూరుకలెక్టరేట్: జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి దినేష్‌కుమార్ ఆదేశించారు. బుధవారం ఆయన వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాలు, పాఠశాలలు, ఆస్పత్రులు, పరిశ్రమలు, ప్రభుత్వ కార్యాలయాలు తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటించాలని ఆదేశించారు. వర్షాల కారణంగా జిల్లాలో మలేరియా, డెంగీ తదితర వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇసుకను అధిక ధరకు ఎవరైనా విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే 1100 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్టీఆర్ పక్కా గృహాలను లక్ష్యాల మేరకు అర్హులైన వారందరికీ మంజూరు చేసి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఉద్యానపంటల సాగుపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన చెప్పారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలను వేగవంతంగా చేయాలన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ నిర్మించుకునేలా చూడాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రద్యుమ్న, హౌసింగ్ శాఖ ఎక్స్ అఫిషియో సెక్రటరీ క్రాంతిలాల్ దండే, జేసీ గిరీషా, జేసీ –2 చంద్రమౌళి, ట్రైనీ కలెక్టర్ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతానికి కృషి చేయండి

జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ ప్రద్యుమ్న అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్‌లో వచ్చిన ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. మాతా,శిశు మరణాలు తగ్గించేందుకు వైద్యాధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రతిపాఠశాలలకు బయో ఫెన్సింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఆర్టీసీని ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర



మాట్లాడుతున్న పద్మాకర్

చిత్తూరు రూరల్: ఆర్టీసీని ప్రైవేటుపరం చేసేందుకు యాజమాన్యం కుట్ర పన్నుతుందని ఎంప్లాయీస్ యూనియన్(ఈయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మాకర్ విమర్శించారు. చిత్తూరు నగరంలోని వన్నియకుల క్షత్రియ కల్యాణ మండపంలో బుధవారం తిరుపతి రీజినల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ నష్టాల పేరు చెప్పి, సర్వీసులను తగ్గిస్తోందన్నారు. దీంతో పాటు కార్మికుల సంఖ్యను కుదిస్తూ వారి పొట్టకొడుతున్నారని మండిపడ్డారు. కొంత మందిని అక్రమంగా బదిలీ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఆర్టీసీ ఆర్థికంగా ఆదుకోవాలని, విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ యూనియన్ నాయకులు ప్రభాకర్, కుమార్, మురళీధరన్, శ్యామల్ బాబు, పురుషోత్తం, ప్రసాద్, ఎంఎం రెడ్డి, మణి పాల్గొన్నారు.

ప్రతి బిడ్డకు ఎంఆర్ టీకా వేయాలి

చిత్తూరు అర్బన్: జిల్లాలో 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఎంఆర్ టీకా వేసేలా అధికారులు పర్యవేక్షించాలని వైద్యవిధాన్ పరిషత్ రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ విజయలక్ష్మి ఆదేశించారు. బుధవారం చిత్తూరులోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఆమె వైద్యాధికారులు, ప్రోగ్రామ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎంఆర్ టీకాలు వేయడంలో రాష్ట్రస్థాయిలో జిల్లా 5వ స్థానంలో ఉందన్నారు. అలాగే మాతా, శిశు మరణాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్యులకు పనితీరుపై గ్రేడింగ్‌లు ఉంటాయని, ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా పనిచేయాలని చెప్పారు. పీఎంఎస్ఎంఏ పథకంలో భాగంగా హైరిస్క్ గర్భిణులను గుర్తించి వారి పూర్తి వివరాలను నమోదు చేసి, డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయానికి పంపాలన్నారు. ఈ సమావేశంలో డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయగౌరి, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ సరళమ్మ, వైద్యులు సుదర్శన్, వివేక్‌కుమార్, శ్రీనివాసరావు, ఆర్‌ఆర్.రెడ్డి, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీటీఎంలో మహిళకు స్వైన్ ఫ్లూ

- నిర్ధారించిన వైద్యులు
- హడలిపోతున్న గ్రామస్తులు

పెద్దతిప్పసముద్రం: మండల కేంద్రంలో నివాసమున్న పెనుగొండ శ్రీనివాసులు భార్య నాగలక్ష్మి (45) అనే మహిళకు స్వైన్ ఫ్లూ సోకినట్లు బెంగళూరులోని సక్రా ఆస్పత్రి వైద్యులు నిర్ధారించారని కుటుంబ సభ్యులు బుధవారం తెలిపారు. ఈ నెల 16న నాగలక్ష్మి అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు మదనపల్లెలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయిస్తుండగా అదేరోజు రాత్రి పరిస్థితి విషమంగా మారడంతో డాక్టర్ల సూచనల మేర కు మెరుగైన వైద్యం కోసం బెంగళూరులోని సక్రా ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ఆమెకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి స్వైన్ ఫ్లూ సోకినట్లు నిర్ధారించారు. దీంతో ఆమెను అక్కడి ఆస్పత్రిలోని ఓ ప్రత్యేక గదిలో ఉంచి చికిత్స అందిస్తున్నారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. వైద్యం ఖరీదైనది కావడంతో బంగారు నగలు తాకట్టు పెట్టి వైద్యం చేయిస్తున్నామని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. నాగలక్ష్మికి స్వైన్‌ఫ్లూ సోకిన విషయం తెలిసిన గ్రామస్తులు హడలెత్తిపోతున్నారు.

బిందు పరికరాలు ఏర్పాటు చేసుకోండి

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలో 2016–17 ఏడాదికిగాను బిందు పరికరాలు మంజూరైన రైతులు ఈనెలాఖరులోగా ఏర్పాటు చేసుకోవాలని ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ విద్యాశంకర్ తెలిపారు. బిందుపరికరాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు 1500 హెక్టార్లకుగాను పరికరాలు మంజూరైనా ఇంతవరకు ఏర్పాటు చేసుకోక పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సంబంధిత రైతులు వెంటనే వారి పొలాల్లో పైపుల ఏర్పాటుకు అవసరమైన కాలువలు తవ్వుకుని తమకు తెలియజేయాలని సూచించారు. వారికి వారంలోగా పరికరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ఈ ఏడాదికిగాను ఇప్పటివరకు పరికరాలు మం జూరైనా ఏర్పాటు చేసుకోకుండా 1500 హె క్టార్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వారు కూ డా ఈ నెలాఖరులోగా కాలువలను తవ్వి, త మ దృష్టికి తీసుకురావాలని, అప్పుడే వారికి జీఎస్టీ నుంచి మినహాయింపు ఉంటుందన్నారు.

టంగుటూరి స్ఫూర్తితో ముందుకెళ్లాలి

– కలెక్టర్ ప్రద్యుమ్న



ఆంధ్రకేసరికి నివాళులర్పిస్తున్న అధికారులు

చిత్తూరు కలెక్టరేట్: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు స్ఫూర్తితో మనమందరం సత్ప్రవర్తనతో మెలిగి ముందుకెళ్లాలని కలెక్టర్ ప్రద్యుమ్న పిలుపునిచ్చారు. బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ టంగుటూరి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. స్వాతంత్ర్య సాధనలో ఆంధ్రకేసరి ప్రదర్శించిన ఉద్యమతీరు చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోయే సంఘటన అన్నారు.

మన ప్రవర్తనే కీలకం

సమాజానికి మంచి దారి చూపాలంటే మన ప్రవర్తనే కీలకమని కలెక్టర్ చెప్పారు. కలెక్టరేట్‌ను అత్యంత సుందరమైన భవనంగా తీర్చిదిద్దేందుకు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. దేశ నాయకుల వారసత్వాన్ని మనం పుణికి పుచ్చుకుని ముందుకెళ్లాలన్నారు. చిన్నపాటి పనులను ఎవరికి వారే స్వతహాగా చేసుకుంటేనే ఆనందంగా ఉంటుందని చెప్పారు. దేశ నాయకుల గురించి భావితరాల పిల్లలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఆయన ఆంధ్రకేసరి జయంతిని పురస్కరించుకుని స్థానిక పీసీఆర్ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచిన కే.మోనిషా, సోమశేఖర్, ఐయిషా, సోమశేఖర్, ఇర్ఫాన్, మోనిషాలకు బహుమతులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో జేసీ గిరీ షా, జేసీ–2 చంద్రమౌళి, ఆర్డీఓ కో దండరామిరెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్, ప్రభుత్వాధికారులు తదితరులు పాల్గొన్నారు.

కుంటిసాకులు చెప్పొద్దు



హౌసింగ్ అధికారులు, సిబ్బందితో సమీక్షిస్తున్న క్రాంతిలాల్ దండే

చిత్తూరు కలెక్టరేట్: ఎన్టీఆర్ పక్కా గృహాల నిర్మాణాల విషయంలో కుంటి సాకులు చెప్పడం మాని, లక్ష్య సాధన దిశగా సాగాలని గృహ నిర్మాణ శాఖ ఎక్స్‌అఫిషియో కార్యదర్శి క్రాంతిలాల్‌దండే అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ భవనంలో జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాకు ఈ ఏడాది 15,250 గృహాలు కేటాయించగా ఇప్పటివరకు 30 శాతం గృహాల పనులు కూడా నిర్మాణాలకు నోచుకో లేదన్నారు. చిత్తూరు జిల్లాలో గృహ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవస్థలో ప్రస్తుతం కొత్త మార్పులు వచ్చాయని, దీనిని గుర్తించి పనులను వేగవంతంగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉం దన్నారు. ప్రతినెలా నిర్వహించే సమీక్ష సమావేశాల్లో కుంటి సాకులు చెబుతూ వస్తున్నారని, ప్రతి ఒక్కరు వారంలో 50 ఇళ్లు నిర్మించేస్తామంటూ ప్రగల్భాలు పలకడం మానుకోవాలన్నారు. అందరూ సమష్టిగా కృషి చేసి ఎన్టీఆర్ గృహాల నిర్మాణాల లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలన్నారు. పనులను జియోట్యాగింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు ఉంచాలన్నారు. తిరుపతి మినహా మిగిలిన మున్సిపాలిటీల్లో కూడా లక్ష్యాలు సాధించలేదని చెప్పారు. ఈ సమావేశంలో హౌసింగ్ చీఫ్ సూపరింటెండెంట్ శ్రీరాములు, సూపరింటెండెంట్ వెంకటరెడ్డి, పీడీ ధనంజయుడు, ఈఈలు, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారుపై ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలి



నిరసన తెలుపుతున్న రెవెన్యూ సంఘ నాయకులు

చిత్తూరు (కలెక్టరేట్): నాగలాపురం తహసీల్దార్ రేణుకపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే రద్దు చేయాలని జేఏసీ సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ సింహారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక రెవెన్యూ భవనం వద్ద రెవెన్యూ సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. నాగలాపురం మండలంలోని ద్వారకాపురం గ్రామానికి చెందిన శ్రీనివాసయాదవ్ ఇచ్చిన ఫిర్యాదును మాత్రమే బేషరత్తుగా తీసుకుని ఈ నెల 22వ తేదీన ఎస్ఐ మునిస్వామి కేసు నమోదు చేయడం దారుణమన్నారు. తహసీల్దార్ పట్టాదారు పుస్తకం మంజూరు చేయడంలో ఏదైనా తప్పులుంటే సంబంధిత భూముల హక్కుదారులు ఆర్డీఓ, జేసీలకు ఫిర్యాదు చేసుకోవాలని చెప్పారు. మండల ఎక్సిక్యూటివ్ మేజిస్ట్రేట్ అయిన తహసీల్దార్లపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే కేసులు నమోదు చేయకూడదని పోలీసులకు డీఐజీ ఆదేశాలు కూడా జారీ చేసి ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించి ఎస్ఐ అనాలోచితంగా ఎఫ్ఐఆర్ కట్టడం ఏమిటని వారు ప్రశ్నించారు. కావున వెంటనే ఎఫ్ఐఆర్‌ను ఎస్ఐ రద్దు చేసి, బేషరతుగా తహసీల్దార్‌కు క్షమాపణలు చెప్పాలన్నారు. లేనిపక్షంలో ఈ విషయాన్ని రాష్ట్ర రెవెన్యూ సంఘం దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

ఆర్టీసీ బస్సులో మంటలు: తప్పిన ప్రమాదం



సాక్షి,తిరుమల: తిరుపతి నుంచి తిరుమలకు వచ్చే ఘాట్‌రోడ్డులో బుధవారం ఏపీ 29జెడ్ 395 ఆర్టీసీ బస్సు నుంచి హఠాత్తుగా పొగలు వచ్చాయి. ఇక్కడి హెయిర్‌పిన్ రెండో మలుపు వద్ద ఈ ఘటన జరిగింది. బస్సు రేడియేటర్ అతివేడి కారణంగా బస్సంతా పొగలు అల్లుకున్నాయి. దీంతో అప్రమత్తమైన ప్రయాణికులందరూ బస్సు నుంచి దిగేసి, మరో బస్సులో తిరుమలకు వెళ్లారు.

చిత్తూరులో చవితి సందడి

భారతీయ సంప్రదాయంలో తొలి పండగగా చెప్పకునే వినాయక చవితికి చిత్తూరు నగరం పూర్తిస్థాయిలో ముస్తాబైంది. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు మండపాలు, చలువ పందిళ్లు, విగ్రహాల ఏర్పాటులో బిజీబిజీగా ఉన్నారు. అయితే ఈ ఏడాది ఎక్కువ మంది ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు కాకుండా మట్టితో చేసిన గణపతులనే పూజించేందుకు మొగ్గు చూపుతున్నారు. పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ అధికారులు మట్టి విగ్రహాల వినియోగం, పర్యావరణ పరిరక్షణపై పెద్దఎత్తున ప్రచారం నిర్వహిస్తుండడం, విద్యావంతుల్లోనూ మార్పు కనిపిస్తుండడంతో ఈసారి మట్టి విగ్రహాలు కనువిందు చేయనున్నాయి. అన్ని వర్గాల ప్రజలు ప్రస్తుతం మట్టి వినాయకుడికి జై కొడుతున్నారు.

- చిత్తూరు కార్పొరేషన్, రూరల్, గుడిపాల



మట్టి గణపతికి జై

35 సంవత్సరాలుగా మట్టి విగ్రహాలే



గత 35 సంవత్సరాలుగా మట్టి విగ్రహాలనే మా నివాసంలో పెట్టి పూజలు చేస్తున్నాం. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరూ మట్టి విగ్రహాలు పెట్టడం మంచిది. నా చిన్నప్పటి నుంచి మా తల్లిదండ్రులు మట్టి విగ్రహాలే పెడుతున్నారు. ఆ సంప్రదాయాన్ని గౌరవించి నేను మట్టి విగ్రహాలనే ఉపయోగిస్తున్నాం.

– శ్రీనివాసులు శెట్టి, మార్కెట్ వీధి, చిత్తూరు.

స్వయంగా విగ్రహం రూపొందిస్తా..



నా పదేళ్ల వయసు నుంచి పండుగ రోజు బావి, చెరువులోని బంకమట్టి తెచ్చి కర్ర, ముంతలు పెట్టి గణపయ్యను ప్రతిష్టిస్తాం. విగ్రహం చేసే వరకు అల్పాహారం కూ తీసుకోను. పండుగ నాడు కుటుంబమంతా కలిసి సామూహిక భోజనాలు చేస్తాం. యువత ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల మాయ నుంచి బయటపడాలి. అప్పుడే మార్పు వస్తుంది.

– మోహన్‌కుమార్, రామ్‌నగర్‌కాలనీ

మట్టి గణపయ్యనే కొలుద్దాం..



గతంలో పీఓపీతో తయారైన భారీ విగ్రహాలను పెట్టేవాళ్లం. కానీ నిమజ్జనం రోజున ఎదురయ్యే ఇబ్బందులు, నష్టాలను తెలుసుకున్నాం. పర్యావరణానికి దెబ్బతీసే విగ్రహాలు మనకు వద్దు. మట్టి బొమ్మలనే కొలుద్దాం. పర్యావరణాన్ని కాపాడుకుందాం. అందరూ మట్టి విగ్రహలను పూజించడమే మంచిది.

– పవన్ సాయి, విద్యార్థి


మేల్కొందాం.. మేల్కొల్పుదాం..



విఘ్నాలు తొలగించి సకల శుభాలు కలిగించే ఆది దేవుడు వినాయకుడు. అలాంటి వినాయకున్ని చవితి రోజున ప్రతి వీధిలోనూ ఏర్పాటు చేస్తారు. మండపాల వద్ద మూడు నుంచి 11 రోజులు ప్రత్యేక పూజలు చేసి నీటిలో నిమజ్జనం చేస్తారు. అయితే విగ్రహాలను ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేయడం వల్ల పర్యావణానికి విఘాతం కలుగుతోంది. ఈ విషయంపై అందరికీ అవగాహన కల్పించాలి.

–దీపక్, విద్యార్థి

మట్టి వినాయకుడినే పూజిద్దాం



రసాయనాలతో తయారు చేసే ప్రతిమలను కాకుండా మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం.
వసంతాపురంలో అధికంగా కుమ్మర కులస్తులు ఉండడంతో మాగ్రామంలో అందరికీ మట్టి వినాయకులను అందజేస్తారు. 150 కుటుంబాల వారు మట్టితోనే వినాయకున్ని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుంటున్నాం.

– ఏకాంబరంరెడ్డి (విశ్రాంత ఉపాధ్యాయుడు) గుడిపాల

రంగులు వేసిన విగ్రహాలు వద్దు



గత రెండు సంవత్సరాల నుంచి మట్టి విగ్రహాల వాడకం పెరిగింది. వినాయకుడి రూపం ఎలా ఉంటుందో అలాగే పూజించి అనుగ్రహం పొందాలి. పోటీపడుతూ భారీ విగ్రహాలను వివిధ రకాలుగా ఏర్పాటు చేసుకోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. రసాయనాలతో కలిపిన రంగు విగ్రహాలను వినియోగించడం వల్ల పర్యావరణం దెబ్బతింటోంది. *–అర్జున్ (తెలుగు అధ్యాపకుడు)*

పర్యావరణానికి విఘాతం



పీఓపీ విగ్రహాలకన్నా మట్టి విగ్రహాలే శ్రేష్టం. రసాయనాలతో తయారు చేసే విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల చేపలు చనిపోతున్నాయి. అలాగే ఈ నీటిని తాగి పశువులు వ్యాధులకు గురవుతున్నాయి. యువకుల్లో మార్పు వచ్చినప్పుడే ఇది సాధ్యమవుతుంది. విలాసాల కోసం పర్యావరణాన్ని తాకట్టు పెట్టకూడదు.

– నాగరాజులు (నరహరిపేట)గుడిపాల.

అవగాహన కల్పిస్తున్నాం..



భారీ లోహాలు రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలు పర్యావరణ వినాశనానికి కారణమవుతున్నాయి. రసాయనాల వల్ల నీటిపై ఏర్పడే వ్యాధి కారక దోమలు, క్రిములు అనేక వ్యాధులను కలుగజేస్తున్నాయని తెలిపారు. మూత్రపిండాలు, కాలేయ వ్యాధులు వస్తాయి. దీనిపై అవగాహన కల్పిస్తున్నాం. మట్టి విగ్రహాలే కొలువుదీర్చాలని చెబుతున్నాం.

– రాంభద్ర, గణేష్ ఉత్సవ సమితి సభ్యుడు

జీవరాసులకు ముప్పు



రసాయన విగ్రహాల వల్ల పర్యావరణం దెబ్బతింటోంది. జీవరాసులకు ముప్పు వాటిల్లుతోంది. వర్షాలు సకాలంలో పడక ప్రకృతిలో అనూహ్య మార్పులు వస్తున్నాయి. విపత్తులకు దారితీస్తున్నాయి. అందుకే మట్టి విగ్రహాలను వాడడమే చాలా శ్రేష్టం. మా గ్రామంలో ప్రతి ఒక్కరినీ మట్టి విగ్రహాలు వాడమని చెబుతున్నాం. మూడు సంవత్సరాలుగా మట్టి విగ్రహాలనే వాడుతున్నాం.

– రేణుకుమార్(డిగ్రీవిద్యార్థి)గుడిపాల

మట్టి విగ్రహాలు ప్రతిష్టించిన వారికి బహుమతులు

– వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు గాయత్రీదేవి



చిత్తూరు కార్పొరేషన్: వినాయకచవితికి మట్టి విగ్రహాలు ప్రతిష్టించాలని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గాయత్రీదేవి పిలుపునిచ్చారు. సహజ సిద్ధమైన రంగులు, మట్టి విగ్రహాలతో మహిళలు పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. మట్టి వినాయకులతో ఫొటోలు దిగి 99669 29999 నంబరుకు వాట్సాప్ చేయాలని కోరారు. వాటిలో ఉత్తమమైనవి ఎంపిక చేసి బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

మట్టి వినాయకులతో పర్యావరణ పరిరక్షణ



పీవీకేఎన్‌లో గో గణేష ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్‌డీఓ కోదండరామిరెడ్డి



పీవోపీ విగ్రహాలు హానికరమని అవగాహన కలిగిస్తున్న విశ్వం పాఠశాల విద్యార్థులు



మట్టి వినాయకులతో విజయం పాఠశాల విద్యార్థులు



గాయత్రీ స్కూల్‌లో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

చిత్తూరు ఎడ్యుకేషన్ : పీవోపీ విగ్రహాలు వద్దు మట్టి వినాయకులనే పూజిద్దాం అంటూ నగరంలోని పలు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు ర్యాలీలు, వేడుకలు నిర్వహించారు. వీధుల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కలిగించారు. పీవీకేఎన్ కళాశాలలో గో గణేష ర్యాలీ చేశారు.

సాక్షి
చిత్తూరు | గురువారం |
ఆగస్టు | 24 | 2017

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం –50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరీ 2) జౌల్
3) కిలోకెలరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) $\alpha : \beta : \gamma = 1 : 3 : 2$
2) $\alpha : \beta : \gamma = 3 : 2 : 1$
3) $\alpha : \beta : \gamma = 2 : 3 : 1$
4) $\alpha : \beta : \gamma = 1 : 2 : 3$

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకాదు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరి మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమీనియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అథమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ఫ్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్

44. థర్మాస్ ఫ్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అథమ పరావర్తనం
2) అథమ శోషణం, అథమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అథమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంటే ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళలో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 4	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

Model Questions

IBPS RRB Special Reasoning

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each-person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

Person	Instrument	Profession
1) R	Guitar	Professor
2) S	Sitar	Doctor
3) T	Trumpet	Author
4) U	Saxophone	Choreographer

5) None of these

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?
1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.
The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers.
Mrs. Reena and her mother-in-law both are Lawyers
Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ
ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ
iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.
iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648 2) δ24688
3) δ26488 4) δ28648
5) δ26848

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression '$A < C \geq B = D \leq E$' is definitely true?
1) $A \leq D$ 2) $E = C$ 3) $D > C$
4) $E < B$ 5) None

24. In which of the following expressions will the expression '$L > P$' be definitely false?
1) $L > M \geq N = P$
2) $P = N \geq L > M$
3) $P \leq M \leq N < L$
4) $L > M = N \geq P$
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that '$V > Z$' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 2) 3 3) 1
4) 2 5) 5 6) 4

(7-12):

T	V	U	S	R
↑	↑	↑	↑	↑
M	O	P	Q	N

7) 4 8) 5 9) 4
10) 2 11) 2 12) 2

(13-15):



13) 1 14) 3 15) 2 16) 5
17) 4 18) 3 19) 2 20) 1

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.

22) 1; Only I follows.

23) 5; None of the expression follows.

24) 2; $P = N \geq L > M$. Hence, $P > L$ is definitely true and $L > P$ is definitely false.

25) 4; $V > W \geq X > Z$. Hence, $V > Z$



లోకాలనేలే లోక నాయకుడు ఆదిదేవుడి బ్రహ్మోత్సవాలకు కాణిపాక ఆలయం ముస్తాబయ్యింది. వినాయక చవితి నుంచి 21 రోజుల పాటు అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించేందుకు దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేసింది. పోలీసులు బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. మండపాలు, ఆలయ పరిసరాలు విద్యుద్దీప కాంతులతో దేదీప్యమానంగా వెలుగొందుతున్నాయి. ప్రత్యేక క్యూలు, పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. భక్తులందరికీ ప్రసాదాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు.

విఘ్ననాయకా.. భువికి దిగిరావయ్యా..

- కాణిపాకంలో రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- పకడ్బందీగా ఏర్పాట్లు
- సామాన్య భక్తుల భద్రతకే తొలి ప్రాధాన్యం

కాణిపాకం(ఐరాల): కాణిపాకం బ్రహ్మోత్సవాలకు దేవస్థానం అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయంలోని మూషిక మండపం, ఆన్వేటి మండపం, సుపథ మండపం, నవగ్రహ ఆలయం, అభయాంజినేయ స్వామి సన్నిధులను సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రధాన ద్వారం వద్ద ఉన్న ధ్వజస్తంభాన్ని విదేశీ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించనున్నారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలయాన్ని శోభాయమానంగా అలంకరించారు.

ప్రసాదాలు సిద్ధం



ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం రూ.10 లడ్డూలు 1.5 లక్షలు, రూ.50 లడ్డూలు యాభై వేలు, రూ. 100 లడ్డూలు 10 వేలు, వడలు పదివేలు సిద్ధం చేశారు. ప్రసాదాల విక్రయానికి, సెల్‌ఫోన్లు భద్రపరిచేందుకు, పాదరక్షలు పెట్టుకునేందుకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఉచితంగా పులిహోరా, దద్దోజనం, చక్కెరపొంగలి పంపిణీ చేయనున్నారు. స్థానిక ఉభయదారులు, చుట్టుపక్కల గ్రామస్తులు ఉదయం సమయంలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేస్తారు.

ఆలయం వద్ద ట్రాఫిక్ ఆంక్షలు

వినాయక చవితి రోజున ఆలయం వద్ద పోలీసు అధికారులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. చిత్తూరు, తిరుపతి, వేలూరు నుంచి వచ్చే భక్తులు అగరంపల్లె నుంచి టోల్‌గేట్ వద్ద మలుపు తిరిగి బైపాస్ మీదుగా వచ్చేలా వెసులు బాటు కల్పించారు. చిన్నపాటి కార్లు, ద్విచక్ర వాహనాలకు స్థానిక బస్టాండు కేంద్రం, కొబ్బరితోపు వద్ద పార్కింగ్ ఏర్పాటు చేశారు. అలాగే ద్విచక్ర వాహనాలకు ఆలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో పార్కింగ్ ఏర్పాటు చేశారు. అక్కడే వాహన పూజా కేంద్రం, బస్టాప్ ఏర్పాటు చేశారు. పదిమంది ఎస్‌ఐలు, ముగ్గురు సీఐలు, మూడు స్పెషల్ పార్టీలు, వంద మంది కానిస్టేబుల్‌లు, హోంగార్డులు ఎనభై మందితో బందోబస్తు పర్యవేక్షించనున్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆస్థాన మండపంలో ప్రత్యేక సాంస్కతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రోజూ ఉత్సవ మూర్తుల ఊరేగింపులో మేళ తాళాలు, లంబాడీలు, భజన కోలాటాలు, పిల్లన గోవి పాటలు, భక్తి గీతాలాపనలు ఏర్పాటు చేశారు. రెండు వైద్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. గణేష్ మాలధారణతో ఆలయానికి వచ్చే భక్తుల సౌకార్యార్థం వరదరాజ స్వామి వారి ఆలయం వెనుక భాగాన ప్రత్యేక యాగశాలను ఏర్పాటు చేశారు. వీరు ప్రత్యేక ద్వారం గుండా స్వామి దర్శనం చేసుకోవచ్చు.



స్వామి వారి కృపకు పాత్రులుకండి

కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారిని భక్తులందరూ కుటుంబ సమేతంగా దర్శించుకొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలి. శుక్రవారం ఉదయం మూడు గంటల నుంచి స్వామి వారి దర్శనం ప్రారంభ మవుతుంది. వినాయక చవితి నుంచి 21 రోజుల పాటూ స్వామి వారికి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఒక్కో రోజు ఒక్కో వాహనం పై స్వామి వారు సిద్ధి, బుద్ధి సమేతంగా భక్తులకు దర్శనమిస్తారు. ఈ వాహన సేవలను దర్శించుకుంటే భక్తుల పాపాలు హరించుకుపోతాయనేది పురాణాలు చెప్పే సత్యం.

- పి.పూర్ణచంద్రరావు, దేవస్థాన కార్యనిర్వహణ అధికారి



ప్రత్యేక క్యూలు

వినాయకచవితి, బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేక క్యూలను ఏర్పాటు చేశారు. పది, యాభై, వంద రూపాయల టికెట్టుదారులకు ఆలయం బయట నుంచే ప్రత్యేక క్యూలను ఏర్పాటు చేశారు. వీఐపీలు,చంటిపిల్లల తల్లులు, వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేక క్యూలు ఏర్పాటు చేశారు. ఆలయానికి చేరుకోవడానికి నాలుగు ద్వారాలు ఉండగా వాటిలో రెండు ద్వారాలను పూర్తిగా మూసివేశారు. మిగిలిన రెండుద్వారాలలో భక్తులను అనుమతిస్తారు. నాలుగు అత్యవసర ద్వారాలు సిద్ధం చేశారు.

అన్నదాన ఏర్పాట్లు



నిత్యం రెండు వేల మందికి అన్నదానం చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దేవస్థాన కల్యాణ మండపం వద్ద స్థానిక ఉభయదారులు 21 రోజుల పాటు ప్రత్యేక అన్నదాన కేంద్రాన్ని నిర్వహించనున్నారు. ఇక్కడ నిత్యం మరో రెండు వేల మందికి అదనంగా అన్నదానం చేయనున్నారు.

'సొమ్ము కేంద్రానిది.. సోకు చంద్రబాబుది'

- ఎమ్మెల్యే నారాయణస్వామి ధ్వజం



దొరస్వామి రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే నారాయణస్వామి

కార్వేటినగరం: కేంద్రం సొమ్ముతో సీఎం చంద్రబాబునాయుడు సోకు చేస్తున్నారని, అభివృద్ధి పనుల్లో రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంతో బహిర్గతం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే కే.నారాయణస్వామి డిమాండ్ చేశారు. ఆర్కేవీబీపేటలో బుధవారం వైఎస్సార్‌సీపీ పంచాయతీ కన్వీనర్ ఎస్.దొరస్వామిరెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్పొరేషన్ రుణాలు, పక్కా గృహాల నిర్మాణం, ఎన్‌ఆర్ఈజీఎస్ పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు చాలా తక్కువగా ఉన్నాయని తెలిపారు. నంద్యాల ఎన్నికల్లో ఓటమి భయంతో డబ్బు, మద్యం ఏరులై పారించారన్నారు. ఎన్ని కుట్రలు చేసినా నంద్యాలలో గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి పాలన మళ్లీ ప్రత్యక్షమవుతుందని, అన్ని వర్గాల వారు సుభిక్షంగా ఉంటారని అన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న దొరస్వామిరెడ్డిని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎస్.రామ్మూర్తిరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, రుషి, సాయి, లోకనాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఎం.గోపీనాథ్, వి.మోహన్ ఉన్నారు.

నిత్య నరకం..

- తొమ్మిదేళ్లుగా ఎదుగుదలకు నోచుకోని చిన్నారి
- ప్రభుత్వం ఆదుకోవాలని దంపతుల వేడుకోలు



ఎదుగుదల లేని తొమ్మిదేళ్ల కుమారుడితో సంపూర్ణ

తిరుపతి సిటీ: తిరుచానూరు దామినేడు ఇందిరమ్మ గృహాల్లో నివాసం ఉంటున్న సంపూర్ణ, రమేష్ దంపతుల కుమారుడు జగదీష్ తొమ్మిదేళ్లుగా పాలే ఆధారంగా జీవిస్తున్నాడు. కొడుకు భౌతిక పరిస్థితి చూసి ఎవ్వరూ అద్దెకు ఇల్లు కూడా ఇవ్వటం లేదని ఆ దంపతులు వాపోయారు. ఈ మేరకు బుధవారం వారు తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రంగంపేట సమీపంలోని కూచివారిపల్లెకు చెందిన సంపూర్ణ, రమేష్ దంపతులు తిరుచానూరు సమీపంలోని దామినేడు ఇందిరమ్మ గృహాలు బ్లాక్ నంబర్7లో నివాసం అద్దెకు ఇల్లు తీసుకుని జీవిస్తున్నారు. భర్త రమేష్ కార్పెంటర్ పనులకు వెళుతుంటాడు. 2008లో వైద్యులు సంపూర్ణకు ఆపరేషన్ చేసి బిడ్డను బయటకు తీశారు. ఆ సమయంలో ఆ బాలుడి తలలోని చిన్న మెదడులోని నరం చిట్లింది. అప్పటి నుంచి ఆ బాలుడి శరీర అవయవాల్లో ఏమాత్రం ఎదుగుదల కనిపించడం లేదు. దీంతో పిల్లవాడిని వదిలేయలేక, పోషించలేక ఆ తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రేషన్ కార్డు కూడా లేదని, కూలి పనికి పోతేనే పూటగడిచేదని కన్నీటిపర్యంతమయ్యారు. అధికారులు పక్కాఇల్లు, తెల్ల రేషన్‌కార్డును మంజూరు చేయాలని కోరారు. దాతలు ముందుకు వచ్చి బాలుడి పోషణకు అవసరమైన ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సాయం చేయాలనుకునేవారు పి.సంపూర్ణ హరేరామ,హరే కృష్ణ రోడ్డులోని ఎస్‌బీఐ అకౌంట్ నంబరు 20310491087, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ ఎస్‌బీఐ 0013400లో జమ చేయాలని కోరారు. ఇతర వివరాలకు 7093465778, 9640731906 నంబర్లలో సంప్రదించవచ్చు. సమావేశంలో గిరిజన నాయకుడు వెంకట్రమణ నాయక్, బాలుడి తండ్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్కేటింగ్ పోటీలకు ఆటో డ్రైవర్ కుమారుడు



పతకాలతో చంద్రగణేష్

తిరుపతి సిటీ: నవంబర్ 3వ తేదీ నుంచి మలేషియాలో జరిగే అంతర్జాతీయ రోలర్ రిలే స్కేటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు విద్యార్థి చంద్రగణేష్ ఎంపికయ్యాడు. ఈ మేరకు ప్రయాణ ఖర్చులు కోసం దాతల సాయం అర్థిస్తున్నట్లు ఎన్‌ఆర్ఐ స్కూల్‌హెడ్ మాస్టర్ హేమకుమార్ తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి రూరల్ మండలం దామినేడు ఇందిరమ్మ నివాస గృహాల్లో ఉంటున్న ఆటోడ్రైవర్ దొరై మురుగన్ కుమారుడు చంద్రగణేష్‌కు 1వ తరగతి నుంచి తమ స్కూల్‌లోనే ఉచితంగా విద్యను అందిస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ స్కేటింగ్ పోటీల్లో పాల్గొనే ఆర్థిక పరిస్థితి లేనందున క్రీడాభిమానులు, దాతలు ముందుకొచ్చి సాయం చేసి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్కేటింగ్ అంతర్జాతీయ కోచ్ ప్రేమ్‌నాథ్ మాట్లాడుతూ గత రెండేళ్లుగా చంద్రగణేష్ తన వద్ద కోచింగ్ తీసుకుంటున్నాడని, ఇప్పటివరకు సుమారు 37 గోల్డ్ మెడల్స్ సాధించారని పేర్కొన్నారు. ఈ నెల 14,15 తేదీలలో గోవాలో జరిగిన 23వ చాంపియన్‌షిప్ అలిండియా రోలర్ రిలే స్కేటింగ్ పోటీల్లో పాల్గొని గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించాడని తెలిపారు. ఆర్థిక సాయం చేయదలచిన వారు 9703406165, 8498957342 నంబర్లను సంప్రదించాలని కోచ్ తెలిపారు. సమావేశంలో ఎన్‌ఆర్ఐ స్కూల్ కరస్పాండెంట్ తేజస్వీ, చంద్రగణేష్ తండ్రి దొరై మురుగన్ పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా శతచండీ యాగం ప్రారంభం

తిరుచానూరు: నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రజల అభివృద్ధి, లోక కల్యాణం ఆకాంక్షిస్తూ తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో పాంచాహ్నిక దీక్షగా శతచండీ యాగం బుధవారం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. తమిళనాడు రాష్ట్రం, తిరువణ్ణామలైలోని శ్రీఅరుణాచల అన్నపూర్ణ ఆశ్రమం పీఠాధిపతి శివానంద లహరి స్వామీజీ నేతృత్వంలో ఆరు రోజులు యాగాన్ని నిర్వహించనున్నారు. బుధవారం సాయంత్రం ప్రధాన రుత్వికులు బ్రహ్మశ్రీ మైలవరపు విజయ్‌కుమార్‌శర్మ, మైలవరపు ప్రతాప్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో రుత్వికులు హోమ పూజలతో శతచండీ యాగాన్ని ప్రారంభించారు.

నేత్రపర్వంగా అభిషేకం

ఉదయం అన్నపూర్ణేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తిని యాగ మండపంలో కొలువు దీర్చారు. గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, రుత్విక్ వరుణం, దీక్షాధారణ, పంచగంగా ప్రాశన, గోపూజ చేశారు. అనంతరం పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీటితో అమ్మవారికి అభిషేకం నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అభిషేకానంతరం అమ్మవారిని అలంకరించేందుకు ఐదు రోజులకు సంబంధించి పట్టువస్త్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మేనకోడలు సుచరిత అందజేశారు. సాయంత్రం ఐదు గంటలకు యాగశాలలో ప్రధాన రుత్వికుల ఆధ్వర్యంలో మంటపారాధన, చక్రార్చన, చండీ హవనం తది తర పూజలతో హోమగుండాలను వెలిగించి శతచండీ యాగాన్ని ప్రారంభించారు.

భక్తులకు ఉచిత ప్రవేశం

యాగానికి భక్తులందరూ తరలివచ్చి అమ్మవారి అనుగ్రహం పొందాలని శివానందలహరి స్వామీజీ కోరారు. ఉచిత ప్రవేశం కల్పించామని, భక్తులు విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలన్నారు. డాక్టర్ సుకుమార్, డాక్టర్ ఆర్.సుధారాణి, కృష్ణ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ పూర్ణచంద్ర, నిర్వాహకులు వి.మదన్‌మోహన్ నాయుడు, పి.సందీప్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



యాగ పూజల్లో పాల్గొన్న శివానంద లహరి స్వామీజీ, చిత్రంలో డాక్టర్లు సుకుమార్, సుధారాణి, నిర్వాహకులు

గణనాథుడిని దర్శించుకున్న జర్మనీ దేశస్తులు

కాణిపాకం: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని బుధవారం పలువురు జర్మనీ దేశస్తులు దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, హిందూ సంప్రదాయాల పట్ల ఎంతో ఆసక్తి ఉందని తెలిపారు. బెంగళూరుకు చెందిన ఓ స్వామీజీ వద్ద బోధన పొందుతున్నట్లు తెలిపారు. దేవాలయాల పర్యటనలో భాగంగా కాణిపాకం దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆలయ దర్శనం ఎంతో ప్రశాంతతను ఇచ్చిందని తెలిపారు.



స్వామి వారిని దర్శించుకున్న జర్మనీ దేశస్తులు

జీఎస్టీపై అవగాహన

యూనివర్సిటీ క్యాంపస్: శ్రీవేంకటేశ్వర వెటర్నరీ యూని వర్సిటీలో బుధవారం జీఎస్టీపై అవగాహన కల్పించారు. ఏసీటీఓలు రవిచంద్ర, వరలక్ష్మి హాజరై వర్సిటీల్లో ఏయే అంశాలకు జీఎస్టీ వర్తిస్తుందో వివరించారు. బిల్లు తీసుకునేముందు జీఎస్టీ ఉందా లేదా అన్న విషయాలు గమనించాలని సూచించారు. కార్యక్రమంలో వీసీ హరిబాబు, డీన్లు చంద్రశేఖర్‌రావు, పద్మనాభరెడ్డి, రమణ, రిజిస్ట్రార్ గంగరాజు, కంప్ట్రోలర్ వసంతకుమారి పాల్గొన్నారు.



హాజరైన అధికారులు



6 గంటల్లో శ్రీవారి దర్శనం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. సాయంత్రం 6 గంటల వరకు 45,171 మంది భక్తులు శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. 12 కంపార్ట్‌మెంట్లలోని సర్వదర్శనం భక్తులకు 6 గంటల సమయం, టైం స్లాట్‌లోని కాలిబాట భక్తులు, రూ.300 టికెట్ల భక్తులకు 2 గంటల్లోనే శ్రీవారి దర్శనం లభిస్తోంది. గదులు ఖాళీగా ఉన్నాయి. హుండీ కానుకలు రూ.2.78 కోట్లు లభించాయి. -సాక్షి, తిరుమల

సమ్మోహనం

తిరుచానూరు: తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో జరుగుతున్న శత చండీయాగంలో భాగంగా బుధవారం సాయంత్రం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతిల మధ్య కలహం ఏర్పడితే ఈ విశ్వం ఏమవుతుంది అనే అంశంపై కృష్ణప్రసాద్ రచించిన త్రిభువన శక్తి కూచిపూడి నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. అంతర్జాతీయ కూచిపూడి కళాకారిణి శైలజా ప్రసాద్ నేతృత్వంలో హైదరాబాదుకు చెందిన శ్రీశారదా నృత్యనికేతన్ కళాకారులు సరోజారెడ్డి, ససేనరెడ్డి, వసంతిక, నేహారెడ్డి, అంజలి, దివ్య, సిద్ధి, యవనిక, మైత్రేయిలు నృత్యం చేసి సభికులను ఓలలాడించారు. ఈ నృత్యరూపకానికి రమాప్రభ సంగీతం సమకూర్చారు. నట్టువాంగంపై శైలజా ప్రసాద్, గాత్రంపై డాక్టర్ పరమేశ్వరయ్య, మృదంగంపై హరిప్రకాష్, వయొలిన్‌పై సాయిబాబ, తబలపై శ్రీకాంత్‌లు పక్కవాయిద్య సంగీత సహకారం అందించారు.



త్రిభువన శక్తి కూచిపూడి నృత్యరూపకంలో ఓ సన్నివేశం

సాక్షి తిరుపతి సిటీ
www.sakshi.com గురువారం 24-8-2017

మట్టి.. మనసును తట్టి

పుట్టుకతో మానసిక పరిపక్వత లేని, ఇద్దరు పిల్లల వైద్య ఖర్చులకు మట్టి విగ్రహాలు అమ్మి చేయూత నిచ్చేందుకు స్వహస్త ఆర్గనైజేషన్ ముందుకొచ్చింది. వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలను పూజించాలనే నినాదంతో ఓ వైపు పర్యావరణ స్పృహను చాటుతూ, మరోవైపు చిన్నారుల వైద్య ఖర్చులను భరించాలనే నిర్ణయంతో మానవీయతను చాటుతోంది.



అనారోగ్యంతో కదలలేని స్థితిలో ఉన్న చిన్నారులు

- మట్టి వినాయకున్ని కొందాం... ప్రాణాలు నిలబెడదాం
- అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లల వైద్య ఖర్చులకు ముందుకొచ్చిన స్వహస్త ఆర్గనైజేషన్
- మట్టి విగ్రహాలు అమ్మి వైద్య ఖర్చులకు చేయూత

తిరుపతి కల్చరల్: మట్టి విగ్రహాలను తయారు చేసి వాటి విశిష్టతను చాటి చెప్పడంతో పాటు పుట్టుకతో అనారోగ్యం బారిన పడ్డ ఇద్దరు పిల్లలకు ఆర్థిక సహాయం చేయాలని తుమ్మలగుంటకు చెందిన స్వహస్త ఆర్గనైజేషన్ సభ్యులు ముందుకొచ్చారు. ఈ సంస్థ గత కొన్నేళ్లుగా మట్టి విగ్రహాలపై ప్రజల్లో చైతన్యం తెస్తూ పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. పలమనేరుకు చెందిన ఆనంద్, కవిత దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. సాయిహేమంత్ (7), దినేష్ కుమార్(2) పుట్టుకతో మానసిక పరిపక్వత లేకపోవడంతోపాటు మెదడు, నరాల సమస్యతో మంచానికే పరిమితమయ్యారు. తగిన వైద్యం అందిస్తే ఆనారోగ్యం బారి నుంచి పిల్లలను రక్షించుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నా వారి ఆర్థిక స్థోమత లేకపోవడంతో వైద్యం వైపు అడుగులు వేయలేకపోతున్నారు. వేలాది రూపాలు వెచ్చించి వినాయక చవితి ఉత్సవాలు

▶ మిగతా II లో



తుమ్మలగుంటలో బుధవారం మట్టి వినాయకుడి విగ్రహాలకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి

పర్యావరణాన్ని పరిరక్షిస్తూ..

- చవితి ఉత్సవాలను విజయవంతం చేద్దాం: అర్బన్ ఎస్పీ
- మండప నిర్వాహకులతో కంకణ ధారణ

తిరుపతి తుడా: పర్యావరణ పరిరక్షణకు మరింత ప్రోత్సాహమిచ్చేలా వినాయక చవితి ఉత్సవాలను విజయవంతం చేయాలని అర్బన్ ఎస్పీ నగరవాసులకు పిలుపునిచ్చారు. తిరుపతి తుడా కార్యాలయం వెనుక ఉన్న రాజీవ్‌సమావేశ మందిరంలో బుధవారం తిరుపతిలోని ఉత్సవ మండప నిర్వాహకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీ అభిషేక్ మొహంతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉత్సవ కమిటీ, పోలీసుల సూచనల మేరకు వేడుకలను జరుపుకోవాలని సూచించారు. కమిటీ రూపొందించిన రూట్ మ్యాప్‌కు అనుగుణంగానే నిమజ్జన ఊరేగింపు చేపట్టాలన్నారు. ఇతరులకు ఇబ్బంది కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే

▶ మిగతా II లో



గోగ్రీన్ వినాయకుని మాస్కుతో స్ప్రింగ్‌డేల్ విద్యార్థి

నేరాలకు పాల్పడేవారిపై రౌడీషీట్



క్రైం మీటింగ్‌లో పోలీసు అధికారులతో సమీక్షిస్తున్న అర్బన్ ఎస్పీ అభిషేక్ మొహంతి

తిరుపతి సిటీ: తిరుపతి అర్బన్ జిల్లా పరిధిలో రెండు అంతకు మించి ఎక్కువ నేరాలకు పాల్పడుతున్న వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని అర్బన్ ఎస్పీ అభిషేక్ మొహంతి అదేశించారు. అర్బన్ ఎస్పీ తన కార్యాలయంలో బుధవారం జిల్లా పరిధిలోని పోలీసు అధికారులతో పోలీస్ స్టేషన్లవారీగా నేరాలపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదు దారులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా స్నేహపూర్వకంగా మెలగాలని, బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు, చిన్నపిల్లలపై జరిగే నేరాలపై సుప్రీం కోర్టు అదేశాలను పాటించాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాల్లో సూచిక బోర్డులు, రోడ్ సేఫ్టీ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రాత్రిగస్తీలు ముమ్మరం చేయాలని, గస్తీలను అధికారులు తనిఖీలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీలు మురళీకృష్ణ శ్రీనివాసులు, డీఎస్పీలు నలగట్ల సుధాకర్‌రెడ్డి, కనకరాజు, నంజుండప్ప, కొండారెడ్డి, సీఐలు సత్యనారాయణ, రామకృష్ణ, పార్థసారథి, శ్రీనివాసులు, మధు పాల్గొన్నారు.

మట్టి..మనసును తట్టి

▶ Iవ పేజీ తరువాయి

జరుపుకునే ప్రతి ఒక్కరి నుంచి ఎంతో కొంత ఆ పేద కుటుంబానికి అండగా నిలిస్తే ఇటు భక్తి భావాన్ని, అటు మానవీయతను చాటుకునేలా ఆర్గనైజేషన్ సభ్యులు ముందుకొచ్చారు. ఏటా ఉచితంగా మట్టి విగ్రహాలను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేస్తుంటారు. అయితే ఈ సారి నామమాత్రపు ధరను నిర్ణయించారు. మట్టి విగ్రహంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలో భాగంగా ఒక మొక్కను ఉచితంగా ఇస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. స్వహస్త ఆర్గనైజేషన్ సభ్యులు సుకుమార్‌రెడ్డి, పురుషోత్తం రెడ్డి ఈ కార్యక్రమాన్ని గొప్ప సంకల్పంతో చేపట్టారు.

మనమూ కొందాం

'స్వహస్త ఆర్గనైజేషన్ చేపట్టిన సామాజిక, ఆధ్యాత్మిక, ప్రకృతి పరిరక్షణ కార్యక్రమాల్లో మనము భాగస్వాములవుదాం. మనం రూ.10, 20 వెచ్చించి కొనే ఈ విగ్రహం ద్వారా రెండు పసిప్రాణాలను నిలబెట్టడంతో పాటు ప్రకృతి పరిరక్షకులుగా నిలుద్దాం. భావితరాలకు మట్టి విగ్రహాల విశిష్టతను చెప్పడంతోపాటు పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ఓ మొక్క ను నాటుదాం. మనం చేసుకునే చవితి వేడుకల ద్వారా బహుళ ప్రయోజనాలు కలిగేలా స్వహస్త ఆర్గనైజేషన్‌కు సహకరిద్దాం'.

విగ్రహాలు ఇక్కడ దొరుకుతాయి....

పుట్టుకతోనే అనారోగ్యం బారిన పడ్డ సాయి హేమంత్, దినేష్ కుమార్‌లకు చేయూతనిచ్చేందుకు నిర్వహిస్తున్న మట్టి విగ్రహాల పంపిణీని స్వహస్త ఆర్గనైజేషన్స్ సభ్యులు తిరుపతి ఆర్‌సీ రోడ్డు రైతు బజారు సమీపంలో నిర్వహిస్తున్నారు. నామమాత్రపు ధరలతో విక్రయిస్తున్న మట్టి విగ్రహాలను ప్రతి ఒక్కరూ కొనుగోలు చేసి పసిపిల్లల ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలని సభ్యులు సుకుమార్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు. వీలైనన్ని విగ్రహాలు, మొక్కలను కొనుగోలు చేసి పర్యావరణ పరిరక్షణకు భాగస్వాములవ్వాలని కోరుతున్నారు. గురువారం ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విగ్రహాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ఘాట్‌లో కూలిన బండరాయి



తిరుమల రెండో ఘాట్‌రోడ్డులో బుధవారం భారీ బండరాయి కూలింది. తిరుపతి నుంచి తిరుమలకు వచ్చే 8 కిలోమీటరు వద్ద రాయి రోడ్డుపై కూలింది. ఆ సమయంలో వాహనాలు రాకపోకలు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఘాట్‌రోడ్డు మొబైల్‌పార్టీ సిబ్బంది కూలిన రాయిని తొలగించారు.

సాక్షి, తిరుమల

ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ క్యాంప్

యూనివర్సిటీ క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ క్యాంప్ బుధవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నారాయణమ్మ మాట్లాడుతూ 7 రోజుల పాటు నిర్వహించిన క్యాంప్‌లో భాగంగా సీతమ్మ నగర్, ఎల్‌బీ నగర్‌లలో పరిశుభ్రత, పచ్చదనం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అనంతరం తాము పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటామని వలంటీర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు సుజాత, మల్లీశ్వరి పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు





ఎమ్మెల్యే సంజీవయ్య, తమిళనాడు అదనపు డీజీపీ అషుతోష్ శుక్లా, ఎక్సైజ్ సీఐ మురళి

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారిని బుధవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సూళ్లూరుపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే సంజీవయ్య, తమిళనాడు లా అండ్ ఆర్డర్ అదనపు డీజీపీ అషుతోష్ శుక్లా, విశాఖపట్నం టీడీపీ ఎమ్మెల్యే గణబాబు, సత్యవేడు టీడీపీ ఎమ్మెల్యే తలారి ఆదిత్య శ్రీవేంటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. . ఈ సందర్భంగా వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి, లడ్డూప్రసాదాలు అందజేశారు.

ఎస్వీయూలో ఫీజులు తగ్గించాలని ఆందోళన



ఆందోళన చేస్తున్న విద్యార్థులు

యూనివర్సిటీ క్యాంపస్: ఎస్వీయూలో పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ఎస్వీయూ పీజీసెట్–2017లో పెంచిన సెమిస్టర్ ఫీజులు తగ్గించాలని కోరుతూ విద్యార్థులు బుధవారం ఆందోళన చేశారు. మాదిగ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన చేశారు. ప్రకాశం భవన్ నుంచి పరిపాలన భవనం వరకు ప్రదర్శన చేసి, అక్కడ బైఠాయించారు ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ ఎస్వీయూ చరిత్రలో ఇంత స్థాయిలో ఫీజులు పెంచడం ఇదే తొలిసారన్నారు. ఫీజులు అధిక శాతం పెంచారని తాము అధికారులకు విన్నవిస్తే తగ్గిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, అధికారులు తమ మాట నిలుపుకోలేదన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రమేష్, శివ, చిరు, రఘు పాల్గొన్నారు.

స్కావెంజర్స్ కాలనీని యథాతథస్థితిలో ఉంచాలి

తిరుపతి సిటీ: స్కావెంజర్స్ కాలనీని యథాతథస్థితిలోనే కొనసాగించాలని గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు వడిత్యా శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. కోట్ల రూపాయల విలువైన స్కావెంజర్స్ కాలనీని కూల్చివేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. ఆ స్థలాన్ని ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించడం సమంజసం కాదన్నారు. ఈ సమావేశంలో ఆ యూనియన్ నాయకులు శంకర్‌నాయక్, భాస్కర్ నాయక్, బాలాజీ, శ్రీనివాస్, వినోద్‌కుమార్ నాయక్ పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన శాస్త్రవేత్తలు



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

యూనివర్సిటీ క్యాంపస్: ఎస్వీ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు బుధవారం వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. రామచంద్రాపురం మండలంలోని కమ్మకండ్రిగ, రామాపురం గ్రామాల్లో వివిధ పంటలను పరిశీలించారు. వరి పంటలో ఆకుముడత, కాండం తొలుచు పురుగు ఉన్నట్లు గుర్తించి రైతులకు తగు సూచనలు చేశారు. చెరుకు, వేరుశనగ, గుమ్మడి పంటలను పరిశీలించి రైతులకు తగిన జాగ్రత్తలు చెప్పారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కోటేశ్వర రావు, పద్మోదయ, మోహన్ రెడ్డి, సత్యగోపాల్ పాల్గొన్నారు.

ఔషధ మొక్కలను పరిరక్షించుకోవాలి



వీసీ దుర్గాభవాని

యూనివర్సిటీ క్యాంపస్: ఔషధ మొక్కలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని మహిళా వర్సిటీ వీసీ దుర్గాభవాని పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం సిరికల్చర్ విభాగంలో రెండు రోజులుగా జరుగుతున్న సైన్స్ అకాడమీ ఉపన్యాసాల వర్క్‌షాపు బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మనదేశం జీవ వైవిధ్యానికి నిలయమని, అనేక రకాల ఔషధ మొక్కలు ఉన్నాయన్నారు. బెంగళూరుకు చెందిన శాస్త్రవేత్త ఆర్‌ఆర్‌రావు మాట్లాడుతూ ఔషధ మొక్కలను ఉపయోగించి మంచి మందులు తయారు చేయాలని సూచించారు. మరో శాస్త్రవేత్త రామకృష్ణ మాట్లాడుతూ జీవవైవిధ్యం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వర్క్‌షాపు కో– ఆర్డినేటర్లు సుజాత, సావిత్రి, సిరికల్చర్ విభాగాధిపతి భారతి పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షిస్తూ..

▶ Iవ పేజీ తరువాయి

కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు. నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో పోలీసులకు సహకరించాలని సూచించారు.

విశిష్టత చాటాలి

తిరుపతి వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించడంతోపాటు పూజల విశిష్టతను చాటాలన్నారు. భక్తి శ్రద్ధలతో పూజా కైంకర్యాలను నిర్వహించాలని కోరారు. కమిటీ సభ్యులు భాను ప్రకాష్‌రెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల్లో హైందవ ధర్మాన్ని మరవవద్దని సూచించారు. మద్యం తాగిన వారిని విగ్రహం వద్దకు రానివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతకుముందు తిరుపతిలోని వినాయక మండప నిర్వాహకులతో శాస్త్రీయబద్ధంగా కంకణధారణ చేయించారు. ఉత్సవ నిబంధనలు, విధి విధానాలను వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మురళీకృష్ణ, డీఎస్పీలు సుధాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, కనకరాజు, ఉత్సవ కమిటీ నాయకులు మాంగాటి గోపాల్‌రెడ్డి, ఊకా విజకుమార్ పాల్గొన్నారు.



ఓ మట్టి గణపయ్యా.. మా ఇంటికి రావయ్యా!

తిరుపతి కల్చరల్/తుడా: ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన విగ్రహాలతో పర్యావరణం, జీవరాసులకు తీవ్ర ముప్పు పొంచి ఉందని గుర్తించిన పలు స్వచ్ఛంద సంస్థలు నివారణా చర్యలు చేపట్టాయి. ఏటా ఈ సమస్య పెరుగుతుండడంతో పర్యావరణ శాస్త్రవేత్తలు, పర్యావరణ ప్రేమికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదాన్ని గుర్తించిన పలు సంస్థలు హిందూ సనాతన ధర్మానికి అనుగుణంగా ప్రకృతి సిద్ధమైన మట్టి వినాయక ప్రతిమలను ప్రోత్సహిస్తున్నాయి. కొందరు సొంత ఖర్చులతో మట్టి విగ్రహాలను ఉచితంగా అంది స్తుండగా, మరికొందరు నామమాత్రపు ధరలు నిర్ణయించి నగరంలోని పలు ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు.

మాయా బజార్ ఆధ్వర్యంలో

తిరుచానూరు రోడ్డు, పద్మావతిపురంలోని మాయా బజార్ మెగా స్టోర్ యాజమాన్యం మట్టి విగ్రహాల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ప్రజల్లో చైతన్యం తీసుకొస్తూ గత రెండేళ్లుగా ఉచితంగా మట్టి విగ్రహాలను అందిస్తున్నారు. ఇందులో భాగంగా గురు, శుక్రవారాల్లో వీటిని ఎంత మంది వస్తే అందరికీ మట్టి విగ్రహాలను అందించాలని నిర్ణయించారు. మాయా బజార్ మెగా స్టోర్ సమీపంలో విగ్రహాల తయారీకి అవసరమయ్యే సామాగ్రిని సిద్ధం చేశారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని మాయా బజార్ స్టోర్ యజమానులు లెక్కల సురేష్ నాయుడు, భాస్కర్‌రెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో: మహానగరాలతో సమానంగా తిరుపతిలోనూ క్రమశిక్షణతో సంప్రదాయ బద్ధంగా వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన కైంకర్యాన్ని తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఈ ఏడాది 'పార్వతీ పుత్ర –పర్యావరణ మిత్ర' పేరుతో పిల్లలకు మట్టి విగ్రహాల విశిష్టతను తెలిపేందుకు మట్టి విగ్రహాల తయారీపై పోటీలను నిర్వహించనున్నారు. తుడా కార్యాలయంలో ఆవరణలోని రాజీవ్ సమావేశ మందిరంలో గురువారం ఉదయం 9.30 నుంచి 12 గంటల మధ్య విద్యార్థులకు దశలవారీగా పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ కన్వీనర్ సామాంచి శ్రీనివాస్ తెలిపారు. భక్తి దాతల సీడీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. వినాయక చవితి రోజున పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సహకారంతో శుక్రవారం ఉదయం తుడా కార్యాయం సమీపంలో వెయ్యి మట్టి విగ్రహాలను పంపిణీ చేయనున్నారు.

ఫోన్ కొట్టండి ...

ఎస్‌ఎం హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఫోన్ చేసి విగ్రహం కావాలని కోరితే వారు వచ్చేలోపు సిద్ధం చేసి ఇచ్చేలా చర్యలు చేపట్టారు. గురు, శుక్రవారాల్లో నగరంలోని అన్నమయ్య సర్కిల్ వద్దనున్న రైతు బజార్, టౌన్ క్లబ్ ఎన్‌టీఆర్ సర్కిల్ కేంద్రాలుగా మట్టి విగ్రహాలు పంపిణీ చేయనున్నారు. దీంతో పాటు చంద్రగిరి మార్గంలోని స్టాఫ్ క్వార్టర్స్‌తో పాటు పేరూరు, పెరుమాళపల్లి పలు కూడళ్లలో విగ్రహాలను సిద్ధం చేస్తున్నారు. మట్టి విగ్రహాలు కావాల్సిన భక్తులు 8686865158, 9966006348లను సంప్రదించాలని నిర్వాహకులు ధనూష్ తెలిపారు.

హెల్పింగ్ ఆర్ట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో

లీలామహల్ కూడలిలలోని హెల్పింగ్ ఆర్ట్ ఆఫ్ ఇండియా నిర్వాహకులు మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. శుక్రవారం 300 మట్టి విగ్రహాలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఉదయం 6 నుంచి 10 గంటల వరకు భక్తులకు వీటిని ఉచితంగా అందించేందుకు ఏర్పాట్లు చేశారు.



విగ్రహాలను పంపిణీ చేస్తున్న మాయాబజార్ నిర్వాహకులు

సిద్ధంగా మట్టి విగ్రహాలు

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిరు వ్యాపారులు నిర్ణయించుకున్న ధరల ప్రకారం గురువారం సాయంత్రం నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు మట్టి విగ్రహాలను అప్పటికప్పుడు తయారు చేసి ఇవ్వనున్నారు. లీలా మహల్ కూడలి, రైతుబజార్, ఇందిరా కూరగాయల మార్కెట్, తుడా మైదానం, అన్నమాచార్య కళామందిరం, బైరాగిపట్టెడ పార్క్, ఎంఆర్‌పల్లి సర్కిల్, గాంధీరోడ్డు, కపిలతీర్థం రోడ్డు, అన్నారావు సర్కిల్, లక్ష్మీపురం సర్కిల్, తిలక్ రోడ్డు, గిరిపురం, బాలాజీ కాలనీ, ఎల్‌ఐసీ రోడ్డు ప్రాంతాల్లో తయారుదారులు మట్టి విగ్రహాలను అందుబాటులో ఉంచనున్నారు. విగ్రహం సైజును బట్టి 30 నుంచి 70 రూపాయల వరకు ధరలతో విక్రయించనున్నారు.

మట్టి విగ్రహాల వాడకంపై 'సీకాం' విద్యార్థుల ర్యాలీ

తిరుపతి అర్బన్: మట్టి వినాయక విగ్రహాల వాడకంపై స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులోని సీకాం జూనియర్, డిగ్రీ కాలేజీల విద్యార్థులు బుధవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కాలేజీ ఆవరణలో చైర్మన్ డాక్టర్ టి.సురేంద్రనాథ్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు అన్నమయ్య సర్కిల్, ఎంఆర్ పల్లి సర్కిల్, బాలాజీ కాలనీ వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా కాలేజీ డైరెక్టర్ ప్రణీత్ స్వరూప్ వినాయక చవితి పర్వదినంలో విధిగా మట్టి విగ్రహాలనే పూజించాలని కోరారు.

మట్టి వినాయకుడిని పూజించడమే మేలు

తిరుపతి మంగళం: చవితి ఉత్సవాల్లో వినాయకుడిని పూజించడం ఎంతో మేలని స్ప్రింగ్‌డేల్ స్కూల్ అధినేత కెఎస్.వాసు తెలిపారు. తిరుపతి–కరకంబాడి రోడ్డులోని స్ప్రింగ్‌డేల్ స్కూల్లో బుధవారం విద్యార్థులతో మట్టి వినాయకుని బొమ్మలను తయారు చేయించి మట్టి విగ్రహాల విశిష్టత, కాలుష్యనివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనూరాధ, ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, ఏవో చంద్రశేఖర్, పీఆర్‌వో సాంబశివారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వినాయచవితి పండుగ అంటే ఇష్టం

తిరుపతి మంగళం: చిన్నప్పటి నుంచి వినాయకచవితి అంటే నాకు చాలా ఇష్టం..విద్యార్థి దశ నుంచే చవితి వేడుకల్లో పాల్గొనేవాన్ని. అప్పట్లో వినాయక చవితి చేయాలంటే చందాల కోసమని వీధి వీధి తిరిగే వాళ్లం. మేము చందాకు వెళితే కొంత మంది రే..పోరా అని విసుక్కునే వాళ్లు. దీంతో ఒకరిని అడిగి వారిని ఇబ్బంది పెట్టడం ఎందుకని చందా అడగడం మానేశాము. ఆదే సమయంలో నా చేతి వేలికి ఉన్న ఉంగరాన్ని తాకట్టు పెట్టి వచ్చిన డబ్బుతో మొదట ఐదు విగ్రహాలను కొన్నాను. ఆ విగ్రహాలను మా స్వగ్రామమైన బి.ఎన్.కండ్రిగ మండలం, వెస్ట్‌వరపు గ్రామంతో పాటు మరో నాలుగు గ్రామాలకు విగ్రహాలను పంచాను. అప్పటి నుంచి నా స్థోమతకు తగ్గట్టుగా ప్రతి ఏడాది వినాయక విగ్రహాలను భక్తులకు పంపిణీ చేస్తున్నాను. ఇది ఆ స్వామి వారు నాకు ప్రసాదించిన గొప్ప వరంగా భావిస్తాను .మొదట ఐదు విగ్రహాలతో ప్రారంభమయిన విగ్రహాల వితరణ ప్రస్తుతం వెయ్యివరకు చేరుకుంది

విగ్రహాలను వితరణ చేస్తున్న సురేంద్రకుమార్ రెడ్డి



పాఠశాలల్లో వినాయక చవితి వేడుకలు

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి నగరంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో బుధవారం వినాయక చవితి వేడుకలను నిర్వహించారు. పండగ వాతావరణం తలపించేలా పచ్చని తోరణాలతో అలంకరించారు. మట్టి వినాయకుడిని ప్రతిష్టించి పూజలు చేశారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మట్టి వినాయకుని ప్రతిమలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు నగర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.



ఎన్నారైస్ ఇండియన్ స్ప్రింగ్స్ఆధ్వర్యంలో..



మారుతీనగర్‌లోని శ్రీవారి హైస్కూల్‌లో



మధురానగర్‌లోని సెవెన్ హిల్స్ విద్యాసంస్థలో...



ఎస్వీయూలో మాట్లాడుతున్న వీసీ దామోదరం



కోర్టు ఆవరణలో ......



టీపీపీఎం పాఠశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.సుగుణమ్మ

ఆంధ్రకేసరికి ఘన నివాళి

యూనివర్సిటీక్యాంపస్: ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు తిరుపతిలో ఎస్వీయూను ఏర్పాటుచేయడంతో రాయలసీమ వాసుల విద్యాదాహార్తిని తీర్చారని ఎస్వీయూ వీసీ దామోదరం పేర్కొన్నారు. ఎస్వీయూలో బుధవారం టంగుటూరి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పరిపాలన భవనం ఎదుట ఉన్న టంగుటూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టంగుటూరి రాయలసీమ వాసుల సౌకర్యార్థం తిరుపతిలో ఎస్వీయూను ఏర్పాటుచేశారన్నారు. ఈ సంస్థ ఎంతో మంది మేధావులను సమాజానికి అందించిందన్నారు. అంతే కాకుండా నాక్‌లో ఏప్లస్ గ్రేడ్ దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ భాస్కర్, రిజిస్ట్రార్ దేవరాజులు, తుడా చైర్మన్ నరసింహయాదద్ తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరి తెగువను ఆదర్శంగా తీసుకోవాలి

తిరుపతి ఎడ్యుకేషన్: టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాన్ని బుధవారం రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తిరుపతిలోని టీపీపీఎం నగరపాలక పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా తిరుపతి ఎమ్మెల్యే ఎం.సుగుణమ్మ హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్యోద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రకాశం పంతులు తెగువను ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అంతకుముందు పాఠశాలకు గ్యాస్ స్టవ్, సిలిండర్, వంట పాత్రలను పద్మావతి ప్రార్థన మహిళా మండలి అధ్యక్షురాలు అన్నపూర్ణ రామమూర్తి అందజేశారు. తుడా చైర్మన్ నరసింహయాదవ్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, శేషగిరిరావు, ప్రధానోపాధ్యాయులు ఆనందకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో ఘనంగా ప్రకాశం జయంతి

తిరుపతి లీగల్: తిరుపతి కోర్టు ఆవరణలో బుధవారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని తిరుపతి న్యాయవాదుల అసోసియేషన్ హాల్‌లో ఘనంగా జరిపారు. ఈకార్యక్రమం తిరుపతి న్యాయవాదుల సంఘం, న్యాయవాద పరిషత్ సంయుక్తంగా నిర్వహించాయి. ప్రకాశం పంతులు చిత్రపటానికి న్యాయవాదులు పూలమాల వేసి నివాళులర్పించారు. న్యాయవాద వృత్తిని వదిలి టంగుటూరి స్వాతంత్ర్య సంగ్రామంలో ఆంగ్లేయులపై పోరాడిన విధానం, ముఖ్యమంత్రిగా, ఇతర విధుల్లో ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ తిరుపతి న్యాయవాదుల సంఘ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, రాష్ట్ర న్యాయవాద పరిషత్ ప్రధాన కార్యదర్శి వజ్రాల చంద్రశేఖర్, న్యాయవాది కె.అజయ్‌కుమార్‌లు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో తిరుపతి న్యాయవాదుల సంఘ ప్రధాన కార్యదర్శి తిమ్మారెడ్డి, జాయింట్ సెక్రటరీ రాజశేఖర్, కోశాధికారి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 మెయిన్స్‌కు 63 శాతం హాజరు

యూనివర్సిటీక్యాంపస్: ఏపీపీఎస్సీ గ్రూప్–1 మెయిన్స్ రాత పరీక్షల్లో భాగంగా బుధవారం పేపర్–3 పరీక్ష నిర్వహించారు. శ్రీ పద్మావతి డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో నిర్వహించిన ఈ రాత పరీక్ష ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు జరిగింది. 831 మందికి గాను 521 మంది అభ్యర్థులు హాజరయ్యారు. డీఆర్‌ఓ రజియా బేగం పర్యవేక్షించారు.

నిందితులు విడుదల

తిరుపతి లీగల్: తిరుపతి ఐదో అదనపు జూనియర్ జడ్జి కోర్టులో ఐదేళ్లుగా నాన్‌బెయిలబుల్ వారెంట్‌లు పెండింగులో ఉన్న పోలీసులు నిందితులను కోర్టులో హాజరుపరచకపోవడంతో ఆ కేసుల్లో నిందితులను నేరం నుంచి విడుదల (డిశ్చార్జి) చేస్తూ ఐదవ అదనపు జూనియర్‌జడ్జి పి.విజయ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వారెంట్‌లు పెండింగ్‌లు ఉండడంతో కేసులు చాలా కాలంగా వాయిదా పడుతూ వస్తున్నాయి. ఇటీవల హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులతో న్యాయమూర్తి ఆరు కేసులను పరిశీలించి నిందితులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మహిళకు జైలు: చెల్లని చెక్కు ఇచ్చిన కేసులో చంద్రగిరికి చెందిన రాణికి 8 నెలలు జైలు శిక్ష విధిస్తూ తిరుపతి మూడవ అదనపు జూనియర్ జడ్జి సాయికుమారి బుధవారం తీర్పు చెప్పారు. నష్టపరిహారం కింద ఫిర్యాదుదారునికి రూ.50వేలు ఆమె చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు.

పలువురికి జరిమానా : మద్యం తాగి తిరుపతిలో వాహనాలు నడుపుతున్న ఇద్దరికి రూ.6వేలు జరిమానా విధిస్తూ తిరుపతి మూడవ అదనపు జూనియర్ జడ్జి సాయికుమారి బుధవారం తీర్పు చెప్పారు.

నిందితుడికి రిమాండ్ : తిరుమల ఎస్ఎన్‌సీ అతిథిగృహంలోని ఓ గదిలో బంగారు నగ, సెల్‌ఫోన్ అపహరించుకెళ్లిన కేసులో గుంటూరు నాజ్ సెంటర్‌కు చెందిన బి.సూర్యనాయుడుకు సెప్టెంబర్ 6 వరకు రిమాండ్ విధిస్తూ తిరుపతి రెండవ అదనపు జూనియర్‌జడ్జి సన్యాసినాయుడు బుధవారం ఆదేశాలు జారీ చేశారు.

వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

తిరుపతి (అలిపిరి): వ్యాయమంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని తిరుపతి ఏఎస్పీ సిద్ధారెడ్డి సూచించారు.. బుధవారం తిరుపతి అన్నారావు కూడలిలోని శంకర్ జిమ్ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన సిద్ధారెడ్డి కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిమ్ నిర్వాహకులు దామోదర్, శ్రీను, సాగర్, జగదీష్, శివ, శ్యామ్ వెంకటేష్, సందీప్, మురళి తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్‌చేసి వేడుకలు ప్రారంభిస్తున్న ఏఎస్పీ సిద్ధారెడ్డి

శ్రీచైతన్య విద్యార్థుల ఎంపవర్ ఇండియా ర్యాలీ

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి ఎస్టీవీనగర్‌లోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు బుధవారం నగర వీధుల్లో ఎంపవర్ ఇండియా ర్యాలీ చేపట్టారు. పాఠశాల నుంచి లక్ష్మీపురం సర్కిల్ మీదుగా అన్నమయ్య సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. మద్యపాన నిషేధం, లంచగొండితనం మాన్పించడం, పచ్చదనం పరిశుభ్రత, హెల్మెట్ ధరించడం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏజీఎం శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు విజయ్‌భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైన్స్‌సెంటర్‌లో ‘స్వచ్ఛభారత్’పై సెమినార్

తిరుపతి మంగళం: తిరుపతి రీజనల్ సైన్స్‌సెంటర్, జిల్లా విద్యాశాఖ, భారతీయ స్టేట్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సైన్స్‌సెంటర్‌లో ‘స్వచ్ఛభారత్’ సైన్స్ టెక్నాలజీ పాత్ర అనే అంశంపై సైన్స్ సెంటర్ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ మణిగండన్ సెమినార్ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా స్టేట్ బ్యాంక్ ఎస్వీయూ బ్రాంచ్ మేనేజర్ ఎం.వి.రాఘవ పాల్గొని మాట్లాడారు. మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుని స్వచ్ఛతను నెలకొల్పాలని విద్యార్థులకు ఆయన సూచించారు. మన దేశం స్వచ్ఛభారత్‌గా అభివృద్ధి చెందినప్పుడే రోగాలు ప్రబలకుండా ఉంటాయన్నారు. అనంతరం స్వచ్ఛభారత్, సైన్స్ అండ్ టెక్నాలజీ సెమినార్ ప్రతిభ కనబరిచిన పి.చార్మి, డి.శరత్ అనే విద్యార్థులకు ఆయనతోపాటు ఎస్వీయూ ప్రొఫెసర్ ఎన్.సావిత్రమ్మ బహుమతులను అందజేశారు.



బహుమతులను అందజేస్తున్న రాఘవ, సావిత్రమ్మ, మణిగండన్

బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవాలు


తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు సెప్టెంబరు 23 నుంచి అక్టోబరు 1వ తేదీ వరకు జరగనున్నాయి. ఇందులో భాగంగా టీటీడీ భారీ ఏర్పాట్లు చేస్తోంది. పనులు బ్రహ్మాండంగా సాగుతున్నాయి. - సాక్షి,తిరుమల



సిద్ధమవుతున్న బ్రహ్మరథం



కొనసాగుతున్న విద్యుత్ అలంకరణ పనులు



సిద్ధమైన కొత్త ఘటాటోపం



పుష్కరిణిలో కొత్తనీరు కళకళ

మహా గణపతి.. భద్రత స్మరామి



■ మండపాల నిర్మాణం కీలకం ■ విద్యుత్ సరఫరా, ఏర్పాట్లలో జాగ్రత్తలు అవసరం
■ పోలీసుల అనుమతి తప్పనిసరి

వినాయకచవితి వస్తుందంటే ఊరూ వాడా సందడే. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ఎంతో ఉత్సాహం.. యువత కేరింతలు. వీధుల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించే మండపాల వద్ద జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి ఇబ్బందులుండవు. జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. విద్యుత్, ఆరోగ్యశాఖ, కాలుష్య నియంత్రణ మండలి సైతం పర్యావరణ పరిరక్షణ కోసం విస్తృతంగా అవగాహన కల్పిస్తోంది. నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు సూచించారు. - చిత్తూరు అర్బన్

మండపం వద్ద ఇలా..

వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు మండపాల నిర్మాణమే ప్రధానం. దీనిపై గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసు శాఖ దృష్టి సారించింది. ఏ మాత్రం ఏమరుపాటుతో మండపం కాస్త పక్కకు వాలినా అశుభంతో పాటు ప్రమాదం కూడా ఏర్పడే అవకాశముంది. ఇటీవల జిల్లాలో ఓ మోస్తరు వర్షాలు పడుతుండడంతో మండపాలను వీలైతే ఇనుప రాడ్లు, పెద్దపాటి కొయ్యలతో నిర్మించాలని పోలీసులు సూచనలిస్తున్నారు. పైభాగం తడవకుండా టార్పాలిన్ కప్పేయాలి. మండపానికి అవసరమైన విద్యుత్‌ను చౌర్యం చేయకుండా సమీపంలో ఉన్న విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించాలి. చిన్నమొత్తంలో డిపాజిట్‌ను కట్టించుకుని అధికారులు తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నారు. ఇక విగ్రహాలను డీసీఎం, ట్రాక్టర్ ట్రాలీలలో ప్రతిష్ఠిస్తే ఉత్సవాల అనంతరం నిమజ్జనం సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడవు.

ఇవి కీలకం..

- మండప పరిసరాల్లో వీలైతే తాత్కాలిక సీసీ కెమెరాలను నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలి.
- దీని వల్ల చోరీలను నియంత్రించడంతోపాటు నేరాలు జరగకుండా ముందస్తు నిఘా ఉంచినట్లు అవుతుంది.
- వేదికలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి పోలీసుల అనుమతి తప్పనిసరి.
- సౌండ్ సిస్టమ్‌ను ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలి. వృద్ధులు, చిన్నపిల్లలు, విద్యాసంస్థలున్న చోట మితశబ్దంతో వాడాలి.
- మండపాల పక్కన ఉన్న విద్యుత్ తీగల నుంచి నేరుగా కనెక్షన్లు తీసుకోకూడదు. ఇది విద్యుత్ చౌర్యం కిందకు వస్తుంది.
- మండపాల వద్ద స్థానికులు కమిటీగా ఏర్పడి భద్రతను పర్యవేక్షించడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలి.

నిమజ్జనానికి నీళ్లేవి..



జిల్లాలో వర్షాభావం దృష్ట్యా వినాయక నిమజ్జనానికి పలు పట్టణాలు, నగరాల్లో నీళ్లు కనిపించడం లేదు. ప్రధానంగా చిత్తూరు, మదనపల్లె, నగరి, పుత్తూరు మున్సిపాలిటీల్లోని చెరువుల్లో నీళ్లు లేవు. దీంతో భక్తులు విగ్రహాలను ఎక్కడ నిమజ్జనం చేయాలో అర్థం కాక ఇబ్బంది పడుతున్నారు. విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సిన మున్సిపల్ యంత్రాంగం ఇంకా మేల్కోలేదు. ఇప్పటికైనా తాత్కాలిక కుంటలు ఏర్పాటు చేసి నీళ్లను నింపి భక్తుల మనోభావాలు కాపాడాల్సిన అవసరం ఉంది.

పోలీసు శాఖ సిద్ధం



జిల్లావ్యాప్తంగా వినాయకచవితి కోసం పోలీసు శాఖ నుంచి అన్ని ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేశాం. ప్రతి సబ్ డివిజన్‌లో డీఎస్పీ స్థాయి అధికారి చవితి ఏర్పాట్లను, నిమజ్జనాన్ని పర్యవేక్షిస్తారు. వీధుల్లో విగ్రహాలు పెట్టే కమిటీలు పోలీసు శాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సిందే. జిల్లాలో చవితి కోసం దాదాపు 5వేల మంది సిబ్బందిని సమాయత్తం చేశాం. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది ఏర్పడినా ప్రజలు ఫోన్ 100, పోలీసు వాట్సాప్ 9440900005 నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చు.

- రాజశేఖర్‌బాబు, ఎస్పీ, చిత్తూరు

నాడు నేడు

25 సంవత్సరాల కిందట కాణిపాకం ఆలయం ముఖచిత్రం



నేటి ఆలయ ముఖచిత్రం..



ఓ మట్టి గణపయ్య నీ బంటు మేమయ్య..

■ పర్యావరణ పరిరక్షణే అభిమతం
■ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను దూరం పెడుతున్న జనం
■ మట్టి విగ్రహాలపై చైతన్యం

వివిధ రూపాల్లో పర్యావరణానికి నష్టం కలిగిస్తున్నాం. వినాయక చవితి సంబరాల్లో ఈ పరిస్థితి ఎక్కువ కనిపిస్తోంది. వాతావరణాన్ని కలుషితం చేయకుండా సహజ సిద్ధంగా పండుగను ఆస్వాదించాలనే ఆలోచన జిల్లాలో కొంతకాలంగా పెరిగింది. ఇందులో భాగంగా కొందరు మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఉచితంగా అందిస్తున్నారు. ఏటా కొందరు ఇదే వృత్తిగా స్వీకరించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు. రసాయనాలు వాడకుండా కేవలం భూమిలో ఇంకిపోయే మట్టితోనే విగ్రహాలను తయారుచేస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయన రంగుల వినియోగంతో ఏర్పడే ముప్పుపై అవగాహన కల్పిస్తున్నారు. రేపటి మంచి కోసం అందరం అడుగు వేద్దాం..మట్టి గణపతికి జై కొడుతాం.



మదనపల్లె రూరల్ : వినాయకచవితి పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా ఆధ్యాత్మిక ఉత్సాహం నింపే పండుగ. మూడు నుంచి తొమ్మిదిరోజులు పాటు ఉత్సవాలు చేస్తారు. ఇదంతా బాగానే ఉన్నా. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలే ప్రకృతికి, మానవాళికి ప్రమాదకరంగా మారుతున్నాయి. నిమజ్జనం చేసిన విగ్రహాలు నెలల తరబడి నీటిలో కరగక పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. మట్టి గణపయ్యలపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు, కాలుష్యనివారణ బోర్డు, పత్రికా యాజమాన్యాలు విరివిగా ప్రచారం నిర్వహిస్తుండడంతో ప్రజల్లో చైతన్యం పెరుగుతోంది. మదనపల్లెలో విద్యార్థులు, విగ్రహాల తయారీ దారులు మట్టి విగ్రహాలపై చైతన్యం తీసుకు వస్తున్నారు. తిరుపతి, పలమనేరు, శ్రీకాళహస్తిలో కూడా మట్టి విగ్రహాలపై పలు సంస్థలు అవగాహన కల్పిస్తున్నాయి. బుధవారం మట్టి విగ్రహాలను పంపిణీ కూడా చేశాయి.

పీఓపీతో వాతావరణ కాలుష్యం..

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాల నిమజ్జనంతో పలు ఇబ్బందులు ఉన్నాయి. అవి సంవత్సరాల తరబడి కరగకుండా అలాగే ఉండిపోతాయి. నీరు, భూమి కాలుష్యంతో హాని చేస్తాయి. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలి. పర్యావరణ హితం కోరి పన్నెండేళ్లుగా మట్టి విగ్రహాలను తయారుచేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

- బిందు, సీఏ విద్యార్థిని, మదనపల్లె

మట్టి విగ్రహాల పూజే శ్రేష్టం..

చవితి పూజలో మట్టి విగ్రహంతో చేసే పూజ శ్రేష్టం, శ్రేయస్కరం. ఇది తరతరాల నుంచి వస్తున్న సంప్రదాయం. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన విగ్రహాలు ఆకర్షణీయంగా, చూసేందుకు బాగా ఉంటాయన్న మాట తప్పితే మట్టి విగ్రహాలలో ఉన్న కళ, ప్రసన్నత ఉండదు. ఇప్పుడిప్పుడే వీటి కొనుగోలుపై ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు.

-మునెప్ప, విగ్రహాల తయారీదారుడు

గణనాథుని సేవకుడు సురేంద్ర

శ్రీకాళహస్తి: వినాయకస్వామి సేవకుడు సురేంద్రకుమార్‌రెడ్డి అని తిరుపతి ఎంపీ వెలగపల్లి వరప్రసాద్‌రావు కొనియాడారు. పట్టణంలోని పొన్నాలమ్మ ఆలయంలో బుధవారం జాతీయ టూరిజం డైరెక్టర్ సురేంద్రకుమార్‌రెడ్డి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీ మాట్లాడుతూ 22 ఏళ్లకు పైగా ఏటా వినాయకచవితికి ముందు రోజు వందల సంఖ్యలో వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచురెడ్డి మాట్లాడుతూ సురేంద్రకుమార్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ పోతుగుంట గురవయ్యనాయుడు మాట్లాడుతూ ఎంపీ వెలగపల్లి వరప్రసాద్‌రావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. సురేంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఐదు విగ్రహాలతో ప్రారంభించి ఈ ఏడాది 1008 విగ్రహాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి అంజూరు శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ పార్థసారథి, ప్రముఖ న్యాయవాది రాజ్‌గోపాల్, టీటీడీ భక్తి భావాల ప్ర చార ప్రతినిధి రాజ్‌కుమార్, పలువురు పట్టణ పెద్దలు పాల్గొన్నారు.



విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ వరప్రసాద్

మట్టి విగ్రహాలు పెడితే సన్మానం



సుబ్బారెడ్డి, డీఎస్పీ

చిత్తూరు అర్బన్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా చవితి రోజున మట్టి గణపతి ప్రతిమలు ప్రతిష్ఠించే వారిని ప్రోత్సహించడానికి చిత్తూరు పోలీసులు చొరవ చూపిస్తున్నారు. ఇప్పటికే చిత్తూరు నగరంలో దాదాపు 150 ప్రాంతాల్లో వినాయక విగ్రహాలు పెట్టనున్నట్లు పోలీసు వద్ద గణేష్ ఉత్సవ కమిటీలు అనుమతి తీసుకున్నారు. ప్లాస్టర్ ప్యారిస్ విగ్రహాలు పెట్టకుండా మట్టి విగ్రహాలు ప్రతిష్ఠించాలని పలుమార్లు పోలీసులు చెబుతున్నా చాలా మంది పట్టించుకోవడంలేదు. నిర్వాహకుల ఆలోచన విధానంలో మార్పు తీసుకొచ్చేందుకు చిత్తూరు డీఎస్పీ సుబ్బారావు వినూత్నంగా ఆలోచించారు. మట్టి విగ్రహాలు ప్రతిష్ఠించే ప్రతి ఒక్కరినీ నిమజ్జనం పూర్తయిన తరువాత సన్మానిస్తామని ఆయన ప్రకటించారు. 'పీవోపీ విగ్రహాల వల్ల భవిష్యత్తులో ప్రజలకు నీళ్లు దొరకవు. దేవుడి పేరు చెప్పుకుని ప్రకృతిని నాశనం చేయ వద్దని చెప్పడానికే మట్టి విగ్రహాలు పెట్టే వారిని నలుగురి ముందు సన్మానించాలని నిర్ణయించాం. భవిష్యత్తులో ప్రజల్లో తప్పకుండా మార్పు వస్తుంది' అని సుబ్బారావు పేర్కొన్నారు.

అలా.. వదిలేయొద్దు



■ వ్యసనంగా మారుతున్న మొబైల్, వీడియో గేమ్‌లు
■ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న తల్లిదండ్రులు
■ జాగ్రత్తగా ఉండాలంటున్న నిపుణులు

పిల్లలు స్మార్ట్‌మొబైల్, టీవీలకు అతుక్కుపోతున్నారు. గతంలో పాకిమాన్‌గేమ్‌తో పలు అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోగా.. ఇప్పుడు బ్లూవేల్ గేమ్ డేంజర్‌గా మారింది. ఉన్మాదభరిత గేమ్స్, వీడియోలను పిల్లలు చూస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఆడే ఆటలతో కలివిడితనంతో పాటు లోకం పోకడ అర్థమవడంతో పాటు ఆరోగ్యానికి మంచిది. నేటి బీజీ లైఫ్‌లో పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు చూసీచూడనట్లు వ్యవహరించడం భవిష్యత్‌లో ప్రమాదమని, ముందుగానే జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.

అరచేతిలోనే అంతా

జిల్లాలో ఏడు నుంచి 30 సంవత్సరాలు వయస్సున్నవారు దాదాపు పదిలక్షల మందికి పైగా ఉంటారు. మొబైల్స్ ఉన్నవారు 20 లక్షల వరకు ఉన్నట్లు అంచనా. అందులో సుమారుగా పదిలక్షల వరకు స్మార్ట్‌ఫోన్స్ వాడుతున్నారు. ఇందులో హై మెగాపిక్సెల్, ఇంటర్నెట్ కనెక్షన్లు ఉన్నవారు దాదాపు ఐదు లక్షలమందికి పైగా ఉంటారని అంచనా.




చిత్తూరు కార్పొరేషన్ :

పెరిగిన టెక్నాలజీ, వేగవంతమైన నెట్ సౌకర్యంతో సమస్త సమాచారం చిటికెలో తెలుస్తోంది. అశ్లీల వీడియోలు, ప్రమాదకర వీడియోగేమ్స్ సులభంగా చూసే అవకాశం ఉంటోంది. ప్రైవేటు వీడియోలు యూ ట్యూబ్‌లో దర్శనమిస్తున్నాయి. మొండిగా మారుతున్న పిల్లలను, ఇంట్లో ఒంటరిగా ఉండే పిల్లలను తల్లిదండ్రులు ఓ కంట కనిపెడుతూ ఉండాలి. వారితో కొంత సమయం గడపాలి. వారితో స్నేహంగా ఉంటూ సైట్లు, బ్రౌజింగ్ విషయాలను అడుగుతూ ఉండాలి. ఇంట్లో ఇంటర్నెట్ ఉండడం మంచిదే కానీ వ్యక్తిగత గదుల్లో కాకుండా లివింగ్ రూంలో కంప్యూటర్‌ను అమర్చాలి. పిల్లలకు చెడు ప్రభావాన్ని కలగజేసే గేమ్స్, టీవీ కార్యక్రమాలను చూడనివ్వకపోవడం మంచిది. కనీసం వారాంతాల్లో వారితో ఎక్కువ సమయం గడపాలి. వారి మొబైల్ వాడకాన్ని గమనిస్తుండాలి. పిల్లలను చిన్నప్పటి నుంచి గారాబంగా పెంచుతుండడంతో పెంకి పట్టు పడుతున్నారు. పిల్లల చేతికి సెల్‌ఫోన్, టీవీ రిమోట్ ఇచ్చేస్తే చాలు అనే ధోరణి తల్లిదండ్రుల్లో కనిపిస్తోంది. ఇది ఎంత మాత్రం మంచిది కాదంటున్నారు నిపుణులు. టీవీలు, వీడియోగేమ్స్, సెల్‌ఫోన్‌లో గేమ్స్‌లో పగ, ద్వేషం పెంచేవి, ఇవి పిల్లల్లో బలంగా నాటుకుపోతున్నాయి. పలు చానళ్లలో డబుల్ మీనింగ్ డైలాగ్స్‌లతో సీరియల్స్, ప్రొగ్రామ్స్ వస్తున్నాయి. వీటిని టీవీల్లో, మొబైల్ చూస్తుండడంతో పిల్లల మానసిక ప్రవృత్తిపై విపరీత ప్రభావం చూపించే ప్రమాదం ఉంది.

అప్రమత్తత అవసరం:

టెక్నాలజీ పరంగా మంచి ఎంత ఉందో.. చెడు అంతే ఉంది. ముఖ్యంగా మొబైల్, వీడియోగేమ్స్ ఆడడం పిల్లల్లో చురుకుతనం పాటు పెంకితనం పెరుగుతుంది. రానురాను ఆటలు వ్యసనంగా మారి జ్ఞాపకశక్తి తగ్గుతుంది. పిల్లల పెంపకంపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపడం లేదు. పిల్లలను పొగడడం అలవాటుగా మారుతోంది. అది మంచి పద్ధతి కాదు. వారు ఆడే ఆటలు, ఇంటర్‌నెట్‌లో ఏమి చూస్తున్నారో పర్యవేక్షించాలి. ఉన్మాదభరిత గేమ్స్, వీడియోలను పిల్లలు చూడకుండ జాగ్రత్తలు తీసుకోవాలి.

- ప్రసాద్, సైకాలజిస్టు.



బ్లూవేల్ సూసైడ్‌గేమ్.. పేరులోనే ప్రమాదం దాగి ఉన్న ఈ మొబైల్ గేమ్ ఆడే పిల్లలు, టీనేజర్స్ ఆత్మహత్యలకు పాల్పడడం ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. ఒక్క రష్యాలోనే 130 మంది యువకులు ఈ గేమ్ ఆడి ఆత్మహత్య చేసుకున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. మన దేశంలోని పశ్చిమబెంగాల్‌లో ఓ పదిహేనేళ్ల బాలుడు తలకు ప్లాస్టిక్ కాగితం, మెడ చుట్టూ తువ్వాలు బిగించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మధ్యప్రదేశ్‌లో ఏడో తరగతి విద్యార్థి ఇదే గేమ్ ఆడి చాలెంజ్‌లో భాగంగా పాఠశాల భవనం పైనుంచి దూకి దుర్మరణం పాలయ్యాడు. మనదేశంలో నలుగురు ఆత్మహత్యకు పాల్పడడం చర్చనీయాంశమైంది.



డేంజర్స్ బ్లూవేల్ గేమ్